
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 16, నవంబర్ 2024 | 16 పేజీలు


# కోటగుళ్ళలో



# కార్తీకం..కమనీయం..

- గణపేశ్వరాలయం కోటగుళ్ళలో ఘనంగా కార్తీక దీపోత్సవం
- దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు
- 11వేల దీపాలను వెలిగించిన కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ
- భక్తులతో కిక్కిరిసిన గణపేశ్వరాలయం కోటగుళ్ళు
- దీపాల కాంతులు వెదజల్లిన కోటగుళ్ళు
- ఆలయంలో పూజలు నిర్వహించిన పలువురు ప్రముఖులు

2 లో..



**భూపాలపల్లి (గణపురం), ప్రభాతవార్త:** కార్తీకదీపం తోట గుళ్ళు జిగేల్ మన్నాయి వేల వెలుగుల కాంతుల్లో కోటగుళ్లు కనువిందు చేశాయి. భక్తులు కార్తీక కాంతులతో తన్మయత్వం పొందారు.మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయంలో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకొని 11 వేల దీపాలను ఆలయంలో ఏర్పాటు చేసి వెలిగించడం జరిగింది. ఆలయంలో ఉదయం 5 గంటలకు గణపతి పూజ నిర్వహించిన అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు గంగాధర్, నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.





# మహబూబాబాద్‌లో దారుణం

- పాఠశాల విద్యార్థినిలు గర్భవతులు అయిన వైనం..?
- గుట్టుచప్పుడు కాకుండా సెటిల్‌మెంట్ చేసిన యాజమాన్యం..?



**బయ్యారం,ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని ఒక ప్రైవేట్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిలు గర్భవతులైనట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. వివరాల్లోకి వెళితే సదరు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న అభం శుభం తెలియని విద్యార్థినిలను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి నమ్మించి గర్భవతులను చేశారు. దీంతో విషయం బయటకు పొక్కకుండా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం గుట్టుచప్పుడుకాకుండా కొంతమంది వ్యక్తులతో సెటిల్‌మెంట్ చేసినట్లు మండల కేంద్రంలో చర్చనీయంశమైంది. విద్యార్థినిలు గర్భందాల్చిన పాఠశాల ఏది..?, పాఠశాల యాజమాన్యం కనుసన్నల్లోనే ఇదంతా జరిగి ఉండొచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు..!

# బిర్సా ముండా ఆశయాలనే ముందుకు తీసుకెళ్లాలి





- గిరిజనుల సంక్షేమ కోసం స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహా వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడిన వక్తలు...
- గిరిజనుల హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాలను గిరిజన యువత స్ఫూర్తిగా తీసుకోవాలి..
- బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలలో ఆకట్టుకున్న గిరిజన నృత్యాలు...

2 లో..



**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త:** శుక్రవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల వైటీసీ కేంద్రంలో జన్ జాతీయ గౌరవ్ దివాస్ దినోత్సవం,బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర ఎస్టీ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ, శరత్, అదనపు కార్యదర్శి జ్ఞానేష్ భారతి ఐఏఎస్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐ టి డి ఏ పి ఓ చిత్రమిశ్ర, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, డైరెక్టర్ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్...

# కోటగుళ్ళులో కార్తీకం.. కమనీయం..







**మొదటిపేజీ తరువాయి**

మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి మేడి జమ్మి మారేడు వృక్షాల వద్ద కూడా దీపాలు ప్రసాదాలు సమర్పించారు సాయంకాల సమయంలో 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 11 వేల దీపాలను వెలిగించి దీపోత్సవ కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన 11 వేల దీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో ప్రకాశిస్తుండడంతో ఆలయానికి వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగి ఆనందం వ్యక్తం చేశారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు...గణపేశ్వరాలయం కోటగులులో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని హనుమకొండ డిఎంహెచ్ ఓ డాక్టర్ లలితా దేవి రాజేశ్వర్‌ప్రసాద్ దంపతులు, భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ లక్ష్మి దంపతులు ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లలితాదేవి రాజ్యేశ్వప్రసాద్ దంపతులు మహిళలకు వాయినాలు సమర్పించారు. దీపోత్సవ కార్యక్రమం సుమారు మూడు గంటల పాటు కొనసాగింది.

# బిర్సా ముండా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి..









**మొదటిపేజీ తరువాయి**

డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ భనోత్ రవి చందర్ లతో కలసి ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా చిత్ర పటానికి పులమలలువేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, కన్నుల పండుగగా నిర్వహించారు. ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు.

**గిరిజనుల సంక్షేమ కోసం హక్కుల సాధన కోసం పోరాటాలు చేసే గొప్ప వ్యక్తులు నేటికీ ఉన్నారు..**

**పోరిక బలరాం నాయక్, ఎంపీ మహబూబాబాద్**

ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ భూమి, నీటి కోసం పోరాటం చేయడమే కాకుండా భూమి శిస్తును వ్యతిరేకిస్తూ గిరిజన జాతి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువ దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమ కోసం 78 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని,ఆ నిధులతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు.

1875 నవంబర్ 15వ తేదీన జన్మించిన బిర్సా ముండా చిన్నతనంలోనే బ్రిటీష్ వారిలో వణుకు పుట్టించారని, గిరిజనులలో మన సంస్కృతి మన విధానం అనే నినాదాలు ఇచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి 360 కోట్లు కేటాయించారని అన్నారు. గిరిజనుల సంక్షేమ కోసం హక్కుల సాధన కోసం పోరాటాలు చేసే గొప్ప వ్యక్తులు నేటికీ ఉన్నారని అన్నారు.ములుగు లో ఏర్పాటు చేసిన జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంలో గిరిజనులకు 80 శాతం సీట్లు కేటాయించాలని ఎంపీ బలరాం నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.నేటి తరం యువత స్వాతంత్ర సమరయోధుల కలలను నెరవేర్చాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ దివాస్ దినోత్సవం ములుగు జిల్లాలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు.

**గిరిజనుల హక్కుల పరిరక్షణలో ఏమైనా అవాంతరాలు ఎదురైతే ఎస్టీ కమిషన్ను సంప్రదించండి...**

**జాటోత్ హుస్సేన్ నాయక్, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్.**

జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దేశంలోని 12 కోట్ల జనాభా కలిగిన ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, పట్టణాలకు ఆమడ దూరంలో ఉన్న గిరిజన గ్రామాలలో సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని ముందుకు పోతున్నారని అన్నారు.జాతీయ ఎస్టీ కమిషన్ చేపడుతున్న పనులను గిరిజనులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం హైదరాబాదులో ఎస్సీ ఎస్టీ జాతీయ కార్యాలయం ఏర్పాటు చేశారని అన్నారు.

దేశంలో ఉన్న ఆదివాసి తెగలు గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బిర్సా ముండా జయంతి సందర్భంగా ఉత్సవాలు చేయడం చాలా గర్వంగా ఉందన్నారు.ఎస్టీ కమిషన్ పై ఇప్పటివరకు గిరిజనులకు సరైన అవగాహన లేదని స్థానిక అధికారులు యువకులు, గిరిజనులకు జాతీయ ఎస్టీ కమిషన్ ప్రయోజనాలు గిరిజనులకు ఎలాంటి న్యాయాలు చేకూరుస్తుంది అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.గిరిజనులకు పరిపాలనలో, వారి హక్కులను పొందడంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తినా వెంటనే ఎస్టీ కమిషన్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

**నాటి పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడిన గిరిజన నాయకుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి.**

**బెల్లయ్య నాయక్, ట్రైకార్ చైర్మన్.**

ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ 20 సంవత్సరాలు గల గిరిజన యువకుడు ప్రపంచాన్ని పాలిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని, గిరిజనుల జీవన విధానం సంస్కృతి హక్కులు పరిరక్షణ కోసం ఎంతగానో పోరాటం చేశారని ప్రత్యేకంగా స్వాతంత్ర పోరాటంలో గిరిజనుల పోరాటాలు కీలకపాత్ర పోషించాయని తెలిపారు. గిరిజన గ్రామాలు ఎవరి ఆధీనంలో బందీగా ఉండలేవని మా గ్రామాలు మా హక్కులు స్వతంత్రంగానే ఉంటాయని బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ గ్రామాలకు స్వతంత్రాన్ని ప్రకటించుకొని పాలించిన మహనుభావుడని కొనియాడారు. గతంతో పోలిస్తే గిరిజన ప్రాంతాలు గిరిజనుల జీవన ప్రమాణాలు ఏ విధంగా అభివృద్ధి చెందాయి మరింత అభివృద్ధి చెందాలంటే ఎలాంటి ప్రణాళికలు పథకాలు విధి విధానాలు తీసుకురావాలో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.పూర్వకాలంలో గిరిజనులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని బ్రిటిష్ ప్రభుత్వంలో దాదాపు 200 కు పైగా తెగలు క్రిమినల్స్ గా చిత్రీకరింపబడి వారి సొంత ప్రాంతంలో నివసించలేక అనేక ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందని అలాంటి పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడిన గిరిజన నాయకుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు.

**బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాలను గిరిజన యువత ముందుకు తీసుకెళ్లాలి..**

**శరత్, గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ.**

గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం బిర్సా ముండా జన్మదినాన్ని ఆదివాసీల జన జాతీయ గౌరవ దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు.

ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీలో రాష్ట్ర స్థాయి సదస్సులు నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా 15 వ తేదీ నవంబర్ రోజున భారత ప్రభుత్వం ఆదివాసీల జన జాతీయ గౌరవ దినంగా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు.బిర్సా ముండా బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం ఎంతగానో పోరాడిన మహనీయుడని కొనియాడారు. అడవి, భూమి,నీటి పై ఉన్న సర్వహక్కులు వాటిని కాపాడుకోవడం కోసం వాటి పరిరక్షణ కోసం పోరాటం చేసి , చోటా నాగపూర్ అనే కౌలు చట్టాన్ని తీసుకొచ్చారు. వనజాతి - జనజాతి - మన గిరిజన జాతి అని వారి హక్కుల కోసం పోరాడాడని అన్నారు.స్వాతంత్ర పోరాటంలో బిర్సా ముండా గిరిజన జాతుల హక్కుల కోసం పోరాటం చేశారని అదేవిధంగా కొమరం భీమ్ కూడా గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేశారని వీరి భావాలను ఆదర్శంగా తీసుకొని గిరిజన యువత ముందుకెళ్లాలని సూచించారు. గిరిజన అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ఆచరణలోకి తీసుకురావాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మ్ పథకం ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం గత సంవత్సరం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా 24 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి వాటి ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ పెసా గ్రామపంచాయతీలుగా ఎన్నికైన అక్కినేపల్లి మల్లారం, పసర, రాయినిగూడెం గ్రామాలకు అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సీడ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి గిరిజన ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి డి పోచం, పెస కోఆర్డినేటర్ ప్రభాకర్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, విద్యార్థి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి దీపసమర్పణలు

*నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*



పట్టణంలోని నాగమ్మయ్య ఆలయం పసునూటి కాలువ ద్వారకపేట, కార్తీకమాసం పౌర్ణమి పర్వదిన సందర్భంగా సుబ్రహ్మణ్యం నాగమయ్య ఆలయంలో పుట్టలో పాలు, పండ్లు, పసుపు కుంకుమ అక్షింతలు పూలు, దీపవత్తులు వెలిగించిన దంపతులు భక్తులు విశేషంగా నాగమయ్యకి పూజాధికాలు చేశారు. అర్చకులు రామాచార్య, రంగనాథస్వామికి దీపదాన సమర్పన చేసి సౌభ్యాగ్యము కొరకు భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

*చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*



కార్తీక పౌర్ణమి వేడుకలు మండలంలో భక్తిశ్రద్ధలతో జరిగాయి. కార్తీక మాసంలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న పౌర్ణమికి భక్తులు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. శుక్రవారం తెల్లవారుజామునే మహిళలు భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. చెన్నారావుపేటలోని సిద్దేశ్వర ఆలయం వద్ద భక్తుల తాకిడి కొనసాగింది. రాత్రిపూట దీపారాధనతో సిద్దేశ్వర ఆలయం భక్తిపారవశంతో ఉప్పొంగింది. పిల్లాపాపలు కుటుంబ సభ్యులంతా సల్లంగా ఉండాలంటూ వేడుకున్నారు. పవిత్రతకు మారుపేరుగా నిలిచే కార్తీక పౌర్ణమినా మహిళలు ఇంటి వద్ద దీపారాధన చేశారు. అలాగే గ్రామ సమీపంలోని పాకాల వట్టేవాగులో మహిళలు దీపాలు ఉంచి గంగమ్మ తల్లికి హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. ఆలయంలో పూజారులు భిక్షపతి శాస్త్రి సాయి శాస్త్రి గణేష్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు

*నెక్కొండ, నవంబర్ 15, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో రైతు సహకార సంఘం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్లవాడ పిఎసిఎస్ చైర్మన్ జలగం సంపత్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటించి రైతులు మంచి ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్, మండల పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య, నెక్కొండ మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భాను, దూదిమెట్ల రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రవి, వీరభద్రయ్య, రాజశేఖర్, రైతుల పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను త్వరగా పూర్తి చేయాలి

*దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపీఓ శ్రీధర్ గౌడ్ అన్నారు. మండలంలోని కేశవపురం గిర్నిబావి, తిమ్మంపేట గ్రామాలలో శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి సర్వేను తప్పుడు దొర్లకుండా చేయాలన్నారు. ఎనిమినేటర్లు తిరుపతి రెడ్డి, సంతోష్, వేణు ప్రసాద్, శృతి, కారోబార్‌లు ముస్కు రాజు, అశోక్ పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలంటూ తీర్మానం

*చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*



గిరిజన గ్రామాలు తండాలకు బస్సు సౌకర్యం కల్పించాలంటూ సమావేశంలో తీర్మానించారు. జాతీయ గిరిజన నాయకుడు బిర్సా ముండా 150 జయంతి కార్యక్రమాన్ని మన జాతీయ గౌరవ దినోత్సవ్ పేరుతో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని అమీనాబాద్, ఎల్లాయిగూడెం గ్రామాలను ఎంపిక చేశారు. అలాగే ఎంపిడివో శ్రీవాణి ఎంపీవో శ్రీధర్ రాజుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల శుభ్రత గురించి స్వచ్ఛ భారత్ గురించి కేంద్ర, రాష్ట్ర నిధులతో శుభ్రత గురించి కేంద్ర రాష్ట్ర నిధులతో రానున్న కాలంలో మంచి పనులు చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కాగా బోజెరువును కవర్ చేస్తూ బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే జల్లి ఎల్లాయిగూడెం, చెరువుకొమ్ముతండా, పదహారుచింతల్‌తండా, గుండెంగా రూటును కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సభలో తీర్మానించారు. ఈ మేరకు నర్సంపేట ఆర్టీసీ డిపో అధికారులను స్పందించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు నిట్టు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

*ఖానాపురం, నవంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని ప్రజలందరు కార్తీకశుద్ధ పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. కార్తీకమాసంలో శుక్లపక్షంలో వచ్చే పౌర్ణమి వేడుకలను హిందువులు చాలా పవిత్రంగా భావిస్తారు. పౌర్ణమి రోజున భక్తులందరు ఉపవాస దీక్షలు పాటిస్తూ శివాలయాల్లో అభిషేకాలు చేస్తూ సత్యనారాయణస్వామి వ్రతంను భక్తులు భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు. శివాలయాల్లో రుద్రాభిషేకం చేయించిన వారికి సకల సంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకం, అందులో భాగంగానే కార్తీక పౌర్ణమి రోజున మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో గల శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో సాయిశర్మ పండితుల వారి ఆధ్వర్యంలో భక్తులందరు తెల్లవారు జామునే అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిశర్మ అయ్యగారు కార్తీకపౌర్ణమి విశిష్టతను భక్తులకు వివరించారు. మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో పర్వతంనేని శివశాస్త్రి అయ్యగారి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులందరు అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజల్లో భాగంగా భక్తులందరు రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం వేళలో 365 వత్తులతో దీపాలను వెలిగించినట్లయితే సంవత్సర కాలం దీపాలను వెలిగించిన పుణ్యం వస్తుందని నమ్మకం. ఈ రోజు సత్యనారాయణస్వామి వ్రతం నోచుకుంటే సిరిసంపదలకు, అన్నవస్త్రాలకు, ఆయురారోగ్యాలకు ఎలాంటి లోటు ఉండదని భక్తుల నమ్మకం. మండలంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## శ్రీనివాస చారి జయంతి సందర్భంగా నివాళులర్పించిన 94-95 క్లాస్‌మెట్స్

*నెక్కొండ, నవంబర్ 15, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మండల జేఏసీ కన్వీనర్ ఉద్యమాన్ని ఏకతాటిపై నడిపిన మాజీ డిప్యూటీ డీఈఓ అందరూ పెద్దసారుగా పిలువబడే డింగిరి శ్రీనివాసచారి 82వ జయంతి సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక ట్యుటోరియల్‌లో 94-95 క్లాస్మెట్స్ ఆధ్వర్యంలో డింగిరి శ్రీనివాసచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం సారు విద్యార్థిని విద్యార్థులకు చేసినటువంటి సేవలను అందించినటువంటి జ్ఞాన సంపదను సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేసుకుని సారును స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డింగిరి శ్రీనివాస్ చారి కుమారులు శేష పవన్, మంకాల యాదగిరి, శోధనపు ఉపేందర్, ప్రసాద్, ఈదునూరి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రాజు ఎన్నిక

*దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల రాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఆయన అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం కోసం నిరంతరం పాటుపడుతానని అన్నారు. బీసీ కులాల కోసం చేయిచేయి కలిపి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ ఎన్నిక బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జూజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారన్నారు. నా ఎన్నికకు సహకరించిన వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చర్ల శ్రీనివాస్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, భీమాగాని యాదగిరి గౌడ్, అశోక్, రాములు, భిక్షపతి, గండ్రాతి శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మార్పిఎస్ నాయకులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

*దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త*



ఎమ్మార్పిఎస్ నాయకులు హక్కుల సాధన కోసం చేయిచేయి కలిపి నిరంతరం శ్రమించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళితరత్న కళ్లెపల్లి ప్రణయ్ దీప్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20న దుగ్గొండి మండల కేంద్రంలో ధర్మయుద్ద సదస్సును విజయవంతం చేయాలన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీలకు ఏ,బి,సి,డిలు వర్గీకరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మార్పిఎస్ ఉద్యమంలో మాదిగ విద్యార్థులు మాదిగ యువకులు కమిటీలలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు కొలగాని రవి, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, కార్యదర్శి పర్లపల్లి బాబు, నాయకులు దామెర సుధాకర్, గన్ను రవి, మల్లయ్య, రాకేష్ కుమార్, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే చాంపియన్‌షీప్‌లో వెండిపథకం సాదించిన అరూష్

*మహబూబాబాద్,నవనంబర్15,ప్రభాతవార్త:*




ఈ నెల 7నుండి 10వరకు గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ 24వ ఎఫ్ఎస్‌కే కరాటే చాంపియన్‌షిప్‌లో స్థానిక ఏకశీల పాఠశాలలో నాల్గొవ తరగతి చదువుతున్న కేసముద్రం మండలం తాళ్లపూసపల్లికి చెందిన అరూష్ అండర్ 10విభాగంలో వెండి పథకం సాదించాడు. ఈ పోటీల్లో 25దేశాలు పాల్గొనగా అరూష్ తన ప్రతిభ కనబర్చి పథకం సాదించాడు. ఈ సందర్భంగా ఏకశీల యాజమాన్యం, అద్యాపక బృందం అరుష్‌ను అభినందించారు.

## ఆకేరు నది ఒడ్డున కార్తీక స్నానం

*చిన్నగూడూరు,నవంబర్15,ప్రభాతవార్త:*

కార్తీక మాసంలో కార్తీకపౌర్ణమి రోజు నదిస్నానం చేసి దీపారాధన చేయడం ఒక ప్రత్యేకత. ఈ రోజున శివకేశవుల పూజలకు అత్యంత విశిష్టత కలదు. మండలకేంద్రంలోని ఆకేరువాగులో తెల్లవారుజామున మండలకేంద్రంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు నదీస్నానం ఆచరించి కార్తీక దీపాలు వెలిగించారు. దీపాలంకరణలతో ఆకేరువాగు శోభయమానంగా తయారైంది.

కాటారం వార్త

## ఘనంగా కందికొండ జాతర

**-భక్తి పారవశ్యంలో మునిగిన భక్తులు**

**-జనజాతరలో కందికొండ జాతర**

*కురవి,నవంబర్15,ప్రభాతవార్త:*



ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున నిర్వహించే కందగిరి జాతర శుక్రవారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు వసతి, మంచినీటి వైద్య సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తుల రద్దీని తట్టుకునే విధంగా పోలీస్ ఆధ్వర్యంలో రక్షణ చర్యలు చేపట్టారు. జాతరలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ సతీసమేతంగా కందగిరి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు.

**-వైద్య సదుపాయాలు కల్పించాం:డియంహెచ్‌వో మురళీధర్**

కందికొండ జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఎండవేడిమి తట్టుకునేలా వైద్యశాఖ ఆధ్వర్యంలో క్యాంపు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పించినట్లు జిల్లా వైద్యశాఖ అధికారి మురళీదర్ తెలిపారు. కురవి పిహెచ్‌సి వైద్యాధికారి, ఏఎన్ఎం నసీమా, ఆశా కార్యకర్తలు వైద్య సదుపాయాలు కల్పించారు.

## హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

*గార్ల, నవంబర్15 ప్రభాతవార్త:*

గత అక్టోబర్ నెలలో ఎంపిడిఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసిన మండల పరిధిజ సీతంపేట గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు గుమ్మడి మహేష్ మృతికి కారకులైన వారిని చట్టరిత్య కఠినంగా శిక్షించాలని కుటుంబసభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జాతీయ ఎస్టికమీషన్ సభ్యులు జాటోత్ హుస్సెన్ నాయక్‌ను ఆయన సొంత గ్రామం గూడూరులో మృతుడు మహేష్ కుటుంబ సభ్యులు, సీతంపేట గ్రామపెద్దలతో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతు వినతి పత్రంఅందజేశారు. సీతంపేట గ్రామంలో మృతుడు మహేష్ ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో అదేగ్రామానికి చెందిన గంధసిరి మంజుల, కృష్ణ, మరికొంతమందితో కలిసి ధారుణంగా హత్యకు పాల్పడినారని కన్నీరు మున్నీరుపెట్టుకుంటు వారు ఆరోపించారు. మృతికి కారకులైన దోషులను పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈసందర్బంగా జాతీయ ఎస్టికమీషన్ జాటోత్ హుసెన్‌నాయక్ సానుకూలంగా స్పందించి మృతికి గల కారణాలను విచారించేందుకు నేడు సీతంపేట గ్రామానికి రానున్నట్లు ఆయన తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వినతి కార్యక్రమంలో కుటుంబసభ్యులు గుమ్మడి రాజు, మాజీఎంపిటిసి గుండెబోయిన నాగమణి, గ్రామపెద్దలు మోహన్‌రెడ్డి, వీర్యానాయక్, తదితరులున్నారు.



# ఫ్లాట్ పంచాయితీ సెక్యూరిటి గార్డు ప్రాణం తీసింది

**-గడ్డిమందు తాగి వ్యక్తి మృతి**

**-కంబాలపల్లి గ్రామంలో టెన్షన్ టెన్షన్**

**-మృతికి కారకులైన వారిని శిక్షించాలని బంధువుల డిమాండ్**

*బయ్యారం,నవంబర్15,ప్రభాతవార్త:*

మండలంలోని కంబాలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కుక్కునూరి సురేష్(31)గురువారం గడ్డిమందు తాగి మృతిచెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సురేష్ మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సెక్యూరిటి గార్డుగా విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనితో కొంతమంది ఫ్లాట్‌కు సంబందించి ఆర్థిక లావాదేవీల విషయంలో అవసరానికి డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వకపోవడంతో బ్లాక్‌మెయిల్ చేస్తూ ఉండడం, గత రెండు నెలల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడంతో పంచాయతీ సెటిల్‌మెంట్ కోసం పిడిఎఫ్ పేపర్ జిల్లా రిపోర్టర్, ఉపేందర్, మరికొంతమంది కలసి సివిల్ పంచాయతీలో తలదూర్చి బ్లాక్‌మెయిల్ చేస్తూ నీ అంతు చూస్తామని, ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను భయపెట్టడంతో బాధితుడు ఆ బాధను తట్టుకోలేక గడ్డిమందు తాగి బలవన్మరణం చెందినట్లు తెలిపారు.



**-మృతుని గ్రామం చర్లపల్లిలో టెన్షన్ టెన్షన్:**

బయ్యారం మండలం చర్లపల్లి గ్రామంలో గురువారం కుక్కునూరి సురేష్ గడ్డిమందు తాగి మహబూబాబాద్ ధరణి ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటూ మృతిచెందడంతో మృతికి కారకులైన వారిపై మృతుని బంధువులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తి పిడిఎఫ్ పత్రిక జిల్లా రిపోర్టర్ ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మృతుని బంధువులు మృతుడి మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చెస్తామని హెచ్చరించడంతో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు ఏఎస్పి చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావు, మృతుని గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా భారీ బందోబస్తు నిర్వహించి మృతుని భౌతికకాయాన్ని గ్రామానికి చేర్చి అంత్యక్రియలు జరిగే వరకు భారీ బందోబస్తు నిర్వహించారు.

**-మృతుని గ్రామంలో విషాధచాయలు:**

మృతునికి ఒక పాప, భార్య విజయ గర్భవతిగా ఉండడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, మహబూబాబాద్, డోర్నకల్, గార్ల, కేసముద్రం ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా అఖండ దర్మదీపం ప్రతిష్ట

*గార్ల, నవంబర్15 ప్రభాతవార్త:*



మండల పరిధి రాజ్యతండా గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నూతనంగా అఖండ ధర్మదీపం ప్రతిష్టించారు. మండల కేంద్రం నుండి 1.5కి.మీ దూరంలో గల రాజ్యతండా గ్రామంలో వెలసిన శ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తికమాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం కార్తీకపౌర్ణమి పర్వదినం సందర్బంగా తెల్లవారు జామునుండియే భక్తులచే స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రోత్సరణాలతో స్వామి, అమ్మవారలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పండ్లు, పూలు, పసుపుకుంకుమలు, పట్టువస్త్రాలు సమర్పించి ఘనంగా అలంకరించారు. గ్రామప్రజలు, భక్తులు గంధం, పసుపురంగుల దుస్తులు, మహిళలు చీరలు ధరించి స్వామివారి అభిషేకాలలో పాల్గొన్నారు. సాయంత్రం 5గం.లకు ఆలయంలో వేధపండితుల వేధమంత్రోత్సరణాలు, సన్నాయి మేళతాళాలు, హరహర మహాదేవ శంభోశంకర భక్తుల నామ స్మరణాల నడుమ భక్తిశ్రద్ధలతో నూతనంగా అఖండ ధర్మదీపం ప్రతిష్ట జరిపించారు. ఈఅఖండ ధర్మదీపం ప్రతిష్ట ఎంతో శుభసూచకమని, అఖండధర్మ దీపం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని దీపం వెలిగించిన తదుపరి నిత్యం ఇంట్లో పూజాగదిలో దీపం వెలిగించుకుంటే ఆఇంట్లో అష్టైశ్వరాలు సిద్దిస్తాయని శాస్త్రప్రకారం తెలియవస్తుందని వేదపండితులు, ఆలయ పూజారి ధరావత్ శ్రీనివాస్‌రావు స్వామి తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణంలో దాత వెంకన్న నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులు ప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి అభిషేకాలు, అఖంఢందీపం ప్రతిష్టలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేసినందుకు శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వం స్వామి కృపకటాక్షాలకు కలుగునని పూజారి తెలిపి, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు శంకర్ స్వాతి దంపతులు, లష్కర్ శాంతి దంపతులు, ధరావత్‌పద్మ, జానకీ, మధన్‌లాల్ మౌనిక, అమర్‌సింగ్ కాంతి, గోపి, శ్రీను సరోజ, బిటినాయక్, మోహన్, ప్రవీణ్, రమేష్, వెంకన్న, తదితరులున్నారు.



## బిర్సాముండా పోరాటా త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి

*గార్ల, నవంబర్15 ప్రభాతవార్త:*




ఆనాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసిన గోండు బెబ్బులి స్వాతంత్ర్య సమరయోదుడు బిర్సాముండా పోరాట త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని ఏఆల్‌ఇండియా ట్రైబల్ ఫోరం(ఏఐటిఎఫ్) తెలంగాణ రాష్ట్రనాయకులు గుగలోత్ సక్రు అన్నారు. బిర్సాముండా 150వ జయంతి ఉత్సవాలను మండల పరిధి చిన్నకిష్టాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ఆదివాసీల వారిస్థితిగతుల, అస్థిత్వం కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జల్‌జంగిల్ జమీన్ కోసం ఆదివాసీలతో ఉల్లులాన్ పోరాటాలను నడిపినారన్నారు. ఆదివాసీల హక్కుల కోసం ఎన్నోపోరాటాలు చేశారని ఆయన పోరాట త్యాగాలను గుర్తించి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో లక్ష్మీనారాయణ, శాంతమ్మ, వెంకటమ్మ, రమేష్, మంగయ్య, వెంకటేశ్వర్లు, క్రాంతి, రాము, రవి, తదితరులున్నారు.

## మండలంలో ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

*గార్ల, నవంబర్15 ప్రభాతవార్త:*



మండల యూత్‌కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో శుక్రవారం తెలంగాణరాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కో-ఆపరేటివ్, చేనేత, టెక్స్‌టైల్స్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జిల్లా యూత్‌కాంగ్రెస్ నాయకులు షేకన యాకూబ్‌పాష ఆద్వర్యంలో యూత్‌నాయకులతో కలిసి జన్మదిన కేక్‌ను కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. భవిష్యత్‌లో మంచి ఆయూరారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవకి అంకితం కావాలని వారు కోరుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యూత్‌కాంగ్రెస్ నాయకులు షేక్. యాకూబ్‌పాష, మండల యూత్‌నాయకులు భూక్య బాబులాల్, అవదుర్తి రాము, పారా శ్రీశైలం, కోళ్ళరిత్విక్, బోడ.శ్రీకాంత్, తదితరులున్నారు.

## జే,యస్,ఐ,యస్ ఇండోర్ స్టేడియం లో నాయిని రాజేందర్‌రెడ్డికి ఘన సన్మానం

ప్రభాతవార్త సుబేదారి: .

.బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిబిఏ అధ్యక్షులు తెలంగాణ బ్యాడ్ మెంటన్ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. శాసన సభ్యులు రాజేందర్‌రెడ్డి గారు అమూల్య సమయాన్ని వెచ్చించి షటిల్ క్రీడాకారులతో కలసి మెలిసి ఇండోర్ స్టేడియంలో షటిల్ క్రీడాకారులతో కలసి కలియ తిరగడం జరిగింది . ఇండోర్ స్టేడియంలో వివిధ అపరిష్కృత పనులను పర్యవేక్షణ చేయడం కొరకు మరియు చాలా కాలం పెండింగ్‌లో ఉన్న లైటింగ్, ఉడెన్ కోర్టుల పాలిషింగ్, జిమ్‌ను వాడుకలోకి తీసుక రావాడానికి, 5 షటిల్ కోర్టులకు హవామ్యాట్స్ ఏర్పాట్లు, మరియు ముఖ్యమైనవి వర్షాకాలంలో వాన కుర్వడు, పావురాల నివాస నందడిని, వాటి రెట్టను అరికట్టుట, మరియు మహిళా క్రీడాకారులకు డ్రెస్ చేంజ్ కొరకు టాయిలెట్ కోసం రూమ్ కేటాయించుట గురించి మరియు తదితర విషయాలపై తగుచర్యలను తీసుకోనుటకు సంబంధిత అధికారులకు సూచనలు చేయడం జరిగింది. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి క్రీడాకారుల గురించి వసతుల గురించి మాట్లాడారు ఇండేర్ స్టేడియం షటిల్ క్రీడాకారులకు హామీ ఇస్తూ త్వరలో మీరు కోరిన ఇండోర్ స్టేడియం లో పెండింగ్ రిపేరు పనులు . తెలంగాణ బ్యాడ్ మెంటన్ సంఘం టిబిఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కార్తీకపౌర్ణమి రోజున హన్మకండ ఇండోర్ స్టేడియం వచ్చి చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న



పనుల రిపేర్లు చేయుటకు తక్షణ సహాయము కొరకు తన నియోజకవర్గ అభివృద్ధి ఫండ్సు నుండి 20 లక్షలు మంజూరు చేయడం హర్షించ దగ్గ శుభ పరిణామం అని అన్నారు. ఇండోర్ స్టేడియం కు షటిల్ క్రీడాకారులకు శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఎల్లప్పుడు మనకు సహాయ సహకారాలు అందిస్తాను అని చెప్పడం మన చాలా సంతోషంగా ఉంది . నాయిని రాజేందర్‌రెడ్డి గార్కి షటిల్ క్రీడాకారుల పక్షాణ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్యమంలో బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి టిబిఏ సెక్రటరీ కామ్రెడి పవన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తమ్ముడపల్లి రాజు, ఉపాధ్యక్షులు పోరిక విజయ్‌కుమార్, కోచ్ కూరపాటి రమేష్, కే శ్రీనివాస్, బాల్కృష్ణ , రాజిరెడ్డి,మహేందర్ రెడ్డి ,ప్రభాకర్‌రావు, సంపత్‌రావ్ ,కిరన్,రాజు జూనియర్ కోచ్, డాక్టర్ శ్రీధర్ మధుకర్ ,రాజుయాదవ్ , సతీష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి , మహేందర్‌రెడ్డి,సుధాకర్ కొత్తగట్టు,బిక్షపతి, సంతోష్,విద్యాసాగర్,రమణారెడ్డి ఈ కార్యక్రమంలో టిబిఏ జేయస్‌యస్ షటిల్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రైవేటు హాస్పిటల్ ల పై చర్యలేవి

నవంబర్ 15, ప్రభాతవార్త బాలసముద్రం :

హనుమకొండ: వైద్యం పేరుతో వ్యాపారం నిర్వహిస్తూ ప్రజలను దోచుకుంటున్న హనుమకొండ నగరంలోని ప్రైవేట్ హాస్పటల్ పై చర్యలేవని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి. తిరుపతి ప్రశ్నించారు. హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. నగరంలో ప్రవేటు హాస్పటల్ లు రెచ్చిపోతున్నాయని, వైద్యం, టెస్టులు, స్కానింగ్ ల పేరుతో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు హాస్పటల్లో ఫీజులు నియంత్రణకు చట్టం లేకుండా పోయింది, ప్రభుత్వం కనీస ఫీజులను నిర్ణయించాలని, ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో కూడా పొందపరచడం లేదని, ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజులను పెంచుకొని, హాస్పిటల్కు వచ్చే రోగులను దోచుకుంటున్నారు, కరోనా టైంలో స్కానింగ్ లకు ఫీజులు నిర్ణయించి, వదిలేసినా ప్రభుత్వం, దాన్ని మళ్లీ పట్టించుకోకపోవడం వల్లే ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు ఇష్టం వచ్చిన ఫీజులను వసూలు చేస్తూ, మధ్య దళారులకు కమీషన్లు ఇవ్వడం కోసం రోగుల వద్ద నుంచే ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారు, స్కానింగ్, టెస్టులు, ఆపరేషన్లకు , ఓపి,ఐపీలకు ప్రభుత్వమే ఫీజుల నిర్ణయించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ ఆవరణంలోనే సొంతగా మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకొని, కమిషన్లు వచ్చే మందులను రాస్తున్నారు. జనరిక్ మందులను రాసే జీవో ను అమలు చేయాలని, కనీస నిబంధనలో పాటించకుండానే నివాస ప్రాంతానికి యోగ్యమైన భవనంలో హాస్పటల్లో నిర్వహిస్తున్నారని, దానిపై ప్రభుత్వం ఎందుకు స్పందించదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి హనుమకొండ నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంధన్ హాస్పిటల్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు హనుమకొండ నగరంలోని బస్టాండ్ దగ్గర ఉన్న బంధన్ ప్రైవేట్ హాస్పిటల్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తిరుపతి ప్రశ్నించారు. హాస్పటల్లో వైద్యం వికటించి తీవ్ర ఇబ్బందులు పడ్డ జర్నలిస్ట్ కృష్ణ 14 లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు . దీనికి కారణమైన ప్రధాన్ హాస్పిటల్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ప్రజల ప్రాణాలు అంటే ప్రభుత్వం అధికారులకు ఎందుకు అంత నిర్లక్ష్యమని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో దానికి ఉదాహరణ ప్రధాన్ హాస్పటల్ అన్నారు. రోగుల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, నిబంధనలు పాటించని ప్రధాన్ హాస్పిటల్ ను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శి ఒర్సు చిరంజీవి, ఎన్. మోనిక, నాయకులు ఎస్. కర్నాకర్, రాజు, సమ్మయ్య, అశోక్, ఎం. సతీష్, జె. కుమార్ స్వామి, అనీల్, రవితేజ రాజేందర్ పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఆర్ ఎం ప్రోగ్రాం కి విశేష స్పందన

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను**

నవంబర్ 15, ప్రభాతవార్త బాలసముద్రం :



శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 1:00 వరకు నిర్వహించిన డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి విశేష స్పందన రావడం జరిగింది. వరంగల్ రీజియన్ పరిధిలోని వివిధ ప్రదేశాల నుంచి ప్రయాణికులు ఫోను ద్వారా నేరుగా ఆర్ఎం గారి తో మాట్లాడి వారి సలహాలు, సూచనలు, సమస్యలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ రెడ్డి కాలేశ్వరం నుండి మాట్లాడుతూ హనుమకొండ నుండి కాలేశ్వరం కి ప్రయాణ సమయాన్ని తగ్గించుటకు నాన్ స్టాప్ బస్సులు కావాలని కోరడం జరిగింది. శ్రీ హరికృష్ణ భూపాల్ పల్లి నుండి మాట్లాడుతూ సాయంత్రం ఐదు గంటల నుండి ఆరు గంటల మధ్యలో భూపాలపల్లి నుండి బస్సుల సంఖ్య ప్రయాణికుల సౌకర్యం కొరకు పెంచాలని కోరారు. శ్రీమతి శైలజ గారు మాట్లాడుతూ హనుమకొండ నుండి సిద్దిపేటకు డీలక్స్ బస్సు నడుపుతున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.శ్రీమతి సంతోష గారు మాట్లాడుతూ సిద్దిపేటకు తక్కువ స్టాపులతో ఇంకొక బస్సు వేయాలని కోరారు. శ్రీ దామోదర్ గారు మాట్లాడుతూ సిద్దిపేట బస్సులను వరంగల్ వరకు నడపాలని కోరారు. ఇంకా ఇతర ప్రయాణికులు మాట్లాడుతూ బస్సు షెల్టర్లు, బస్సు ట్రిప్పులు కావలసిన వివరాలు తెలియజేయడం జరిగింది. ప్రయాణికులు తెలియజేసిన సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకొని బస్సు సర్వీసులను నడుపుటకు కావలసిన చర్యలు ముందు ముందు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది

## 11 నెలల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం మాయమైంది

అభివృద్ధి దూరమైంది... తెలంగాణ ఆగమైంది మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారుతీలితీలీ వార్త 2, నవంబర్ 15 ప్రభాతవార్త బాలసముద్రం : బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, మాజీ కుడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గార్లతో కలిసి మాట్లాడారుబీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ గారు, అనిల్ జాదవ్, సబితా ఇంద్రారెడ్డి గారు లగచర్ల రైతులను పరామర్శించారు. వారు వారి ఆవేదనను వ్యక్తం చేశారుఫార్మా రైతులను దాడి చేశారన్న నెపంతో అరెస్ట్ జేసి, జైలుకు పంపారుకానీ కలెక్టర్ ప్రతీక్ జైన్ దాడి జరగలేదు... దాడి అనవద్దు అని అన్నారు.






## ప్రెస్ క్లబ్ కమిటీని రద్దు చేస్తున్నాం

.శాయంపేట నవంబర్ 15, ప్రభాతవార్త :



శాయంపేట ప్రెస్ క్లబ్ కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల సభ్యుల అభిప్రాయాల మేరకు కమిటీని రద్దు చేయడం జరిగిందని అన్నారు. మండల పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టులందరినీ కలుపుకొని అతి త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మండల ప్రజలు, అధికారులు, నాయకులు గమనించాలని కోరారు.

## వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లో ఉద్యోగాలు

ప్రభాతవార్త సుబేదారి:

వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఉద్యోగాల భర్తీకై జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మల గీతాంబ నోటిఫికేషన్ జారీ చేసినట్లు సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్టెనోగ్రాఫర్ ఒక పోస్టు, టైపిస్టు ఒక పోస్టు మరియు రెండు రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకై ప్రకటన జారీ చేసినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా రిజిస్టర్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీవరంగల్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్ చిరునామాకు పంపించవలసి ఉంటుందన్నారు. వ్యక్తిగతంగా దరఖాస్తులు స్వీకరించబడవు. పూర్తి వివరాలకు వరంగల్ జిల్లా కోర్టు అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలని సూచించారు. నియామక ప్రక్రియకు సంబంధించి అన్ని అంశాలను వరంగల్ జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియచేస్తామని వ్యక్తిగత సమాచారం ఇవ్వబడదని ఆయన తెలిపారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు.

శాయంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త :



శాయంపేట మండలంలోని 24 గ్రామాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో, ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వేదమంత్రోచ్ఛారణ మధ్య నిర్వహించారు. సాయంత్రం ఆలయాన్ని దీపాలంకరణ చేశారు. ఆకాశదీపం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, భక్తులు పాల్గొన్నారు. పెద్దకోడెపాక గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

హసన్ పర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ గారి జన్మదినం సందర్భంగా పలివేల్పుల లోని లార్సు వృద్ధాశ్రమంలో మరియు హన్మకొండ లోని సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధుల నడుమ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు... ఈ యొక్క జన్మదిన వేడుకలకు వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు పండ్లు, బ్రెడ్ మరియు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంక హరిబాబు, రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, శశికాంత్, చిర్ర రాము, గడ్డం అరుణ్ వరుణ్, చల్లా సుమంత్ పాల్గొన్నారు



# చారిత్రిక బాధ్యతలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేస్తున్నాము

**సర్వే కోసం ఉపాధ్యాయ సంఘాల సూచనలు ఆచరణలో పెడతాం**

**ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :** చారిత్రాత్మక కుల గణన సర్వేలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్లతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు, సర్వే ప్రాధాన్యత, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను డిప్యూటీ సీఎం వివరించారు. ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వస్తుంది, ఈ దేశ వనరులు అందరికీ సమానంగా పంచాలి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఎన్నికల సభలో మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ తోపాటు మేమంతా స్పష్టం చేశాం. అనుకున్న మేరకు అధికారంలోకి వచ్చాం. ఎన్నికల హామీలు అమలులో భాగంగా కుల గణన చేపట్టాలని నిర్ణయించాం. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ నిర్ణయించి మీ ఆలోచనలను తెలుసుకోవాలని కోరారు. ఆ మేరకు ఉపాధ్యాయ సంఘాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయానికి ఆహ్వానించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. సామాజిక స్పృహ కలిగిన వారు, గురుతర బాధ్యత ఎరిగిన వారు ఉపాధ్యాయులని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు కోరినట్టు ఉదయం వేళల్లో సర్వే నిర్వహించడం, సెప్టెంబర్ 9 నుంచి 15 వరకు వరుస సెలవుల మధ్య సర్వే చేపట్టడం, సెలవు రోజుల్లో సర్వే విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు పరిహారంతో కూడిన సెలవులు () మంజూరు చేయడం, సర్వేకు సంబంధించి సమాజంలో విస్తృత ప్రచారం చేయాలని ఇచ్చిన సూచనలు అన్నిటిని ఆచరణలో పెడతామని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే విధుల్లోకి వెళ్లే ఉపాధ్యాయ, ఉద్యోగ లోకానికి సమాజం పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతుందని తెలిపారు. అద్భుతమైన సమాజాన్ని తెలంగాణలో నిర్మించేందుకు ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నడవాలని కోరారు. సోషియో, ఎకనామిక్ ఎడ్యుకేషన్, పొలిటికల్ ఎంప్లాయిమెంట్ రంగాల్లో ఎవరెవరు ఎక్కడెక్కడ ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకునేందుకు సర్వే ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో మేము చేపట్టిన సకల జనుల సర్వే ఎటు పోయిందో ఎవరికి తెలియదని, ప్రస్తుత ప్రభుత్వం కోరుకున్న విధంగా సర్వే చేయడానికి ఉపాధ్యాయ లోకం సంపూర్ణంగా సిద్ధంగా ఉందని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌకతలి తెలిపారు. ఉపాధ్యాయులు అయితేనే సర్వే బాగా చేస్తారని నమ్మకం మాపై ఉంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు అని పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి తెలిపారు. సర్వేలో పాల్గొనే ఉపాధ్యాయులకు పరిహారంతో కూడిన సెలవును మంజూరు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. సర్వేలో పాల్గొని ఉపాధ్యాయులకు స్పెషల్ దిలి తోపాటు, ఇన్సెంటివ్ ఇవ్వాలని డిటిఎఫ్ అధ్యక్షుడు లింగారెడ్డి కోరారు. ఆదివాసి ఉపాధ్యాయ సంఘం ఏర్పడి 12 ఏళ్ల కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే సమావేశాలకు ఆహ్వానించి గౌరవిస్తున్నందుకు ధన్యవాదాలు అని ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి తెలిపారు. ఎన్నికలు, జన గణన వంటి కీలక కార్యక్రమాలు ఉపాధ్యాయులు లేకుండా పూర్తి కావని, కుల గణన సర్వేలోనూ సంపూర్ణంగా సహకరిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సందర్భంలోనూ మమ్ములను పిలిపించి మాట్లాడుకుని మా అభిప్రాయాలు తెలుసు కుంటుందని మోడల్ స్కూల్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య అభినందించారు. ఎవరి జనాభా ఎంత ఉందో, ఎక్కడ ఉన్నారో సరిగా లెక్కలు లేవు కాంగ్రెస్ ప్రభుత్వం కూల గణనాథ ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నం చేయడం సంతోషకరమైన విషయమని ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు జాజుల వెంకటేశ్వరరావు తెలిపారు. సమావేశంలో మొత్తం 13 ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశంలో పాల్గొని వారి అభిప్రాయాలు తెలియజేశారు.

# ఘనంగా నిర్వహించిన జన్ జాతి దివాస్ దినోత్సవం

**అభివృద్ధి బలి పీఠం పైన ఆదివాసీలు...**

**ఆదివాసీలు స్వయం పాలన ప్రకటించుకుంటారు..**

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త,** బిర్సా 1890 దశకం చివరిలో ఖీఉల్గిలన్ఖీ పేరిట బ్రిటిష్ అరాచక శక్తులపై జరిగిన ఒక గొప్ప తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. ఖీఉల్లలన్ఖీ న్యాయం కోసం, సాంస్క ృతిక గుర్తింపు కోసం జరిగిన పోరాటం కూడా బిర్సా భగవాన్ అడవిబిడ్డలు తమ భూమిని తామే సాగుచేసుకునే హక్కు కోసం, గిరిజన జాతుల ఆచారాలు, సాంఘిక విలువలకు గౌరవం తీసు కురావడం కోసం పోరాడారు. మహాత్మా గాంధీ మాదిరిగానే ఆయన చేసిన పోరాటమూ సత్యం, న్యాయం లక్ష్యాలుగా సాగింది. భగవాన్ బీర్సా ముండా 150 వ జయంతి వేడుకను ఆదివాసీ నవనిర్మాణ సేన, ఆదివాసీ సంక్షేమ పరిషత్, గొండ్వాన సంక్షేమ పరిషత్, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనం యందు ఘనంగా నిర్వహించారు. నాయకులు బిర్సా చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ మాట్లాడుతూ బిర్సా ముండా జాతి కోసం చేసిన పోరాటాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ తెల్లదొరలకు వ్యతిరేకంగా స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్నాడని అన్నారు. పోరాటంలో పలుమార్లు జైలు జీవితం గడిపినట్లు తెలిపారు. ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మాట్లాడుతూ ఈ దేశ మూల వాసుల గత చరిత్రను చరిత్ర పుటల్లో నుండి తొలిగించే కుట్రలు నేటి పాలకులు చేస్తున్నారని మండిపడ్డారు. 1857 సిఫాయిల తిరుగు బాటు కంటే ముందే 17 శతబ్దంలోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నట్టు చరిత్ర తెలుపుతోందని అన్నారు. ఆదివాసీల వీరోచిత పోరాటాలు ఆదర్శవంతం అయినవని పేర్కొన్నారు. ఈ దేశ అభివృద్ధిబలి పీఠం పైన ఆదివాసీల బ్రతులు కొన ఊపిరితో ఉన్నాయని ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలోని విలువైన ఖనిజ సంపదను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బంది పొట్లవలె దోచుకుంటున్నారని



ధ్వజం మెత్తి నారు. గిరిజన చట్టాల అమలులో గిరిజన ప్రజా ప్రతినిధులు మొద్దు నిద్ర పోతున్నట్లు జిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా కార్యనిర్వాహన అధ్యక్షులు ప్రతాప్ ఆరోపించారు. గిరిజన ఎమ్మెల్యేలు అయి గిరిజనేతరుల చుట్టూ ప్రదక్షణలు చేయడం సిగ్గు చేటన్నారు. ఆదివాసీల భూముల పైన 144 సెక్షన్స్ పెట్టించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తుడుందెబ్బ జిల్లా నాయకులు సిద్ద బోయిన సర్వేస్వర్ రావు, కుచ్చింటి చిరంజీవి మాట్లాడుతూ గిరిజన ఎమ్మెల్యేల చేతగాని తనం వల్లనే గిరిజన చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని మండిపడ్డారు. ఆదివాసీలలో నిరుద్యోగం, నిరక్ష రాస్యత అధికం అవుతున్న గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు పట్టించు కోవడం లేదని ప్రశ్నించారు. గిరిజన చట్టాలను గిరిజనేతరుల అభివృద్ధి కోసం ఎలా తాకట్టు పెడుతున్నారని నిలదీశారు. వెంకటాపురం మండల కేంద్రంలో అక్రమంగా వెలుస్తున్న భవనాలను తక్షణమే కూల్చక పోతే త్వరలోనే వేలాది మంది ఆదివాసీలతో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. పాలకులు షెడ్యూల్డ్ ప్రాంత పరిపాలనను పట్టించు కోవడం లేదు కనుక రాజ్యాంగంలో పేర్కొనబడిన విధంగా షెడ్యూల్డ్ ప్రాంతంలో స్వయం పాలన ప్రకటించు కుంటామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. మడకం రవి, గోపి, మహేష్, భీమయ్య, వెంకటాష్ తదితరులు పాల్గొన్నారు..

# దళారులను నమ్మి రైతులు మోసపోకూడదు

**రైతులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి హామీ**

**గోవిందరావుపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డా"శబరిష్ ఐపిఎస్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఖరీఫ్ పంటలలో భాగంగా వరికోతలు నడుస్తున్నందున గోవిందరావుపేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రైతులతో మాట్లాడుతూ, దళారీలను నమ్మి వరి ధాన్యం అమ్మి మోసపోకూడదని ప్రభుత్వం సూచించిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని దళారీల చేతిలో ఎవరు మోసపోవద్దని రైతులకు సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని, రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు, రైతులకు భరోసా కల్పిస్తూ కొనుగోలు కేంద్రంలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు



రాకుండా పోలీస్ అధికారులు జిల్లా అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేస్తారని, ఏదేని సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్ , సీఐ పస్రా రవీందర్, ఎస్సై పస్రా కమలాకర్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# మధ్యాహ్న భోజన వంట కార్మికులను తొలగించరాదు

**యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్**


**ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :** పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా, వంటలు చేస్తున్న వంట కార్మికులను, వివిధ సాకులు చెబుతూ తొలగించే ప్రయత్నాలు, అధికారులు నిరోధించాలని, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ గారు ప్రకటనలో కోరారు, గత 22, సంవత్సరాలుగా ఎలాంటి ఆధాయం ఉన్నా, లేకపోయినా, భవిష్యత్తు ఉంటుంది అనే ఆలోచన తో, ఇన్నాళ్లు వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ, పెట్టిన కోడిగుడ్ల పెట్టుబడి బిల్లులు పదినెలలు గా పెండింగ్లో ఉన్నవి అన్నారు, అదీకాక కోడిగుడ్డుకు ప్రభుత్వం రూ 5/లు చెల్లిస్తుంటే మార్కెట్లో రూ 7/కు లభిస్తుంది మరి రెండు రూపాయలు నష్టం ఎవరు భరించాలి , వేతనాలు, నెలల తరబడి పెండింగ్లో ఉన్నా, వంటలు చేస్తున్న వంట కార్మికులను, వేతనాలు పెరుగుతున్న సమయంలో ,చేయని తప్పులు చేస్తున్నట్లు ఆరోపణలను చేస్తూ, గ్రామాలలలో, రాజకీయ, ఇతరత్రా కారణాల వల్ల,,, మరియు కొందరు అధికారులు కూడా, వారికి అనుకూలంగా లేరనే సాకులతో ,అవసరమైతే, విద్యార్థులతో, మరియు పేరెంట్స్ తో ఫిర్యాదులు చేపిస్తూ ,తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఎంతవరకు సమంజసం అన్నారు, అందుకే వంట కార్మికుల సర్వీసు ధ్రుష్ట్యా, వారి భవిష్యత్తు ధ్రుష్ట్యా, కార్మికులను తొలగించకూడదు అన్నారు, ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో, ఈ కార్యక్రమానికి పూనుకున్న అధికారులు స్పందించి ,ఏ ఒక్క వంట కార్మికరాలును తొలగించకూడదని కోరారు,,, అలాగే జరిగితే జిల్లాలోని అన్ని పాఠశాలల వంట కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావలసి ఉంటుంది అన్నారు.



# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు

**ఉత్తమ పెస గ్రామ పంచాయతీలుగా అఖినేపల్లి మల్లారం, పస్రా, రాయినీగూడెం లకు సన్మానం.**

**ములుగు జిల్లా ప్రభాత వార్త,** ములుగు మండలంలోని జకారంలో గిరిజన గౌరవ దినోత్స వ సమా రోహము భగవాన్ " బిర్సా ముండా " 150 వ జయంతిని పురస్కరించుకొని జకారం ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంపీ పోరిక బలరాం నాయక్, జాతీయ ఎస్సీ/ఎస్టి కమిసన్ సభ్యులు హుస్సేన్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా దేశంలోని ఆదివాసీ ప్రాంతాలకు స్వయం పాలన కొరకు బ్రిటీష్ పాలకులపై విరోచిత పోరాటం చేసి వీరమరణం పొందారన్నారు. ఈ జయంతి సందర్భంగా ఆదివాసీల అభివృద్ధి కొరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పథకాలు ప్రారంభించారన్నారు. ఈ వేడుకలలో ములుగు జిల్లాలోని ఏజెన్సీ గ్రామ పంచాయతీలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా పెద్దలు సన్మానించారు. ఉత్తమ పంచాయతీలుగా మంగపేట మండలం అఖినేపల్లి మల్లారం, గోవిందరావు పేట మండలం పస్రా, ములుగు మండలం రాయినిగూడెం గ్రామాలు 100 శాతం ఆధార్, 100 ఓడిఎఫ్, జనధన్ ఖాతాలు, ఆయుష్మాన్ భారత్ లాంటి కార్యక్రమాలలో ప్రజలను సమీకరించుకొని గ్రామ సభల ద్వారా అవగాహన కలిపించిన గ్రామ పెద్దలను, పంచాయతీ కార్యదర్శులను, పెస మొబిలైజర్లను, గౌరవంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఒంటెరు దేవరాజు, పెస కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, గ్రామ పెద్దలు పోతుబోయిన వెంకటేశ్వర్లు, వజ్జ లక్ష్మయ్య, పాయం నారాయణ, పంచాయతీ కార్యదర్శులు శరత్, ఆమనీ, గుంట శ్రీతేజ, మొబిలైజర్లు డబ్బుల ముత్యాల రావు, మడి సాయిబాబు, వజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఏటూర్‌నాగారం వార్త

# అంతా బావుంది...కానీ అప్రమత్తం...!





**163 రహదారిపై ప్రమాదాల నివారణకు రేడియన్ స్టిక్కర్స్‌ను వాడండి**
**గంజాయి రవాణా, గుడంబా తయారీపై అడ్డుకట్ట వేయండి**
**మావోల కదలికలపై నిఘా పెంచి అప్రమత్తం చేయండి**
**భద్రాద్రి కొత్తగూడెం ఆనుకొని ఉన్నందున నిఘా పెంచాలి**
**ముఖ్యమంగా గొత్తికోయలకు అవగాహన కల్పించాలి**
**సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశాలు**

**తాడ్వాయి, నవంబర్ 15, ప్రభాతవార్త:** అంతా బాగానే ఉంది కానీ అప్రమత్తం గా ఉండాలి. ఈ ప్రాంతమంతా అటవీ ప్రాంతమైనందున జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సూచించారు. గురువారం ఉన్నట్లుండి తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ మొదటిసారిగా సందర్శించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. స్టేషన్ నిర్వహణ, పరిసరాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అప్పటికే స్టేషన్ అంతా అప్రమత్తమై ఉన్నారు. సిబ్బంది విధుల నిర్వహణ, రిజిస్టర్లు, కేసుల వివరాలను గ్రామాల వారిగా వస్తున్న అర్జీల పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా, 163 జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు రేడియన్ స్టిక్కర్లను అంటించాలన్నారు. అదే విధంగా అంతర్ జిల్లాల నుండి పట్టణాలకు గంజాయి రవాణాను బాగా చేస్తున్నారు. దీనికి అడ్డు కట్ట వేయాలని, గ్రామాలలో గుడుంబా తయారీ నియంత్రణ చర్యలు తీసుకోవాలి. మావోయిస్టు నక్సల్స్ కదిలికలపై నిఘా పెట్టాలని సూచించారు. సరిహద్దు ఏరియాలను అప్రమత్తం చేయాలి. ములుగు జిల్లా సరిహద్దు ప్రాంతం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు ఏరియా, ఛత్తీష్‌గడ్ సరిహద్దు ప్రాంతాలను అప్రమత్తం చేసినట్లయితే మావోయిస్టులను కట్టు దిట్టం చేయ వచ్చన్నారు. పస్ర, తాడ్వాయి, ఏటూర్‌నాగారం అడవులుబాగా ఉన్నందున నక్సలైట్ల కదలికలపై నిఘా పెట్టాలన్నారు. ముఖ్యంగా గొత్తి కోయలకు అవగాహన కల్పించాలి. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్క రించాలని ఆదేశించారు. స్టేషన్‌లో పని చేస్తున్న సిబ్బంది విధుల నిర్వహణ, పని తీరును, దుస్తుల వాడకం, ఆయుదాల వినియోగం, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పట్టుబడిన వాహనాలు స్టేషన్ ఆవరణలో ఉండగా వాటిని పరిశీలించారు. తాడ్వాయి స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి స్టేషన్ అయినందున జిల్లా బాష్ సందర్శించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఎప్పటికప్పుడు రికార్డులను సంసిద్ధం చేయడం, ఫైల్స్ ఫెండింగ్‌లో చూ సుకోవడం పట్ల సిబ్బంది పనితీరు బావుందాన్నరు. ప్రజా సమస్యల పరిష్కారంలో జవాబు దారి తనం మొదలగునవి కార్య నిర్వహణకు దోహద౯పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పస్ర సీఐ రవీందర్ తదితరులు ఉన్నారు.

# రామప్పలో ఘనంగా కార్తీకమాస పూజలు

**శివలింగం, మారేడు చెట్టు వద్ద దీపోత్సవం**
**జిల్లా నలుమూలల నుండి వచ్చి రామలింగేశ్వర**
**స్వామికి పూజలు చేసి దర్శించుకున్న శివ భక్తులు**

**వెంకటాపూర్, నవంబర్ 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయం, గణపురం శివాలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు కార్తీక మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలో నుండి వివిధ జిల్లాల నుండి భక్తులు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలతో సాంప్రదాయ బద్ధంగా ఆలయాలకు వచ్చి దీపోత్సవం నిర్వహించారు. రామప్ప దేవాలయానికి భక్తులు ఉదయం నుండి వందల సంఖ్యలో వచ్చి దేవాలయం ఆవరణలోని మారేడుచెట్టు కింద మరియు శివలింగం వద్ద భక్తులు దీపాలు, వత్తులు కాల్చారు. ఒక్కొరు 365 వత్తులు కాల్చితే ఒక సంవత్సరం పాటు దేవునికి దీపం పెట్టినట్లుగా భావిస్తారు. కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అంటే కార్తీక మాసంలో శుక్ల పక్షంలో పున్నమి తిథి కలిడిన 15 వ రోజు కార్తీక మాసంలో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. ఈ పౌర్ణమి రోజున శివాలయాల్లో రుద్రాభిశేఖం చేయించిన వారికి సకల సంపదలు దరిచేరుతాయని, ఇందులో భాగంగా మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభబిషేకాలను చేయించినట్లయితే కోటి జన్మల పుణ్యఫలం ప్రాప్తిస్తుందని విశ్వాసం. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహా శివరాత్రి తో సమానమైన పుణ్యదినం. ఈ పర్వదినాన్ని త్రిపురి పూర్ణిమ, దేవ దీపావళి అని కూడా అంటారు. మహాభారత కథనాన్ని అనుసరించి కార్తీకేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి. ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు. వెయ్యేళ్ల రాక్షసుల పాలన అంతరించిన శుభ సందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి. కార్తీక పౌర్ణమి అటు శివునికి ఇటు మహావిష్ణువుకు కూడా ప్రియమైన రోజు. ఈ రోజున దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలీక చేసే పాపాలన్నీ



హిరించుకుపోతాయనీ భక్తుల ప్రగాఢ విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ విశిష్ణ దినాన సత్యనారాయణ వ్రతం చేసుకోవడం చాల శ్రేష్టం, అందులో భాగంగానే ములుగు జిల్లాలో వందల సంఖ్యలో భక్తులు వారి వారి ఇళ్లలో సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకున్నారు. కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారు జామున రామప్పకు వచ్చిన భక్తులు స్నానమాచరించి రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తీరు. ఈ రోజున వందలాది మంది భక్తులు శివాలయాన్ని సందర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజున దీపారాదన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమేనని భక్తులు విశ్వాసం. కార్తీక పౌర్ణమి జైనులకు పంజాబీలకు కూడా విశిష్ట పర్వదినం. గురునానక్ జయంతి కూడా ఈరోజే. ఈ విశేష పర్వదినాన గంగా మహోత్సవం కూడా నిర్వహిస్తారు.

**రామలింగేశ్వర స్వామికి భక్తుల పూజలు**

రామప్ప రామలింగేశ్వర సామిని భక్తులు దర్శించుకుని భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అలాగే ములుగు జిల్లా కేంద్రంలోని శివాలయంలో సైతం భక్తులు వందల సంఖ్యలో పూజలు అత్యంత భక్తి శ్రద్దలతో జరిపారు. దేవుడికి దీపాలు ముట్టించి కొబ్బరికాయలు కొట్టి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.

# ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు

**వాజేడు ప్రభాత వార్త, :** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 71వ జన్మదిన వేడుకలు వాజేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు ఇంటి వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కోరారు ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే కేవలం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుణ్యమైన ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత కాంగ్రెస్ నాయకులు దంతులూరి విశ్వనాథరాజు, ఖాజావలి, రాణి మేకల రాంబాబు, లక్ష్మణ్, కాళీ కృష్ణ, భరత్, దుర్గారావు, స్వామి తదితరులు పాల్గొన్నారు



## మండలం లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని, ప్రాజెక్ట్ నగర్ చల్వాయి శివాలయంలో గ్రామాలలో శివాలయంలో కార్తీక పౌర్ణమి రోజు కావడంతో, ఆలయాలలో భక్తులు కిటకిట లాడారు. చల్వాయి శివాలయ ప్రధాన అర్చకుడు కిరణ్ శర్మ ప్రత్యేకమైన, అభిషేకం అర్చనలు, పూజలు నిర్వహించి భక్తులకుతీర్థ ప్రసాదాలు అందజేశారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో శివ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు సాయి తేజ ఆధ్వర్యంలో అభిషేకం, ప్రతేక పూజలు నిర్వహించారు. గోవిందరావు పేట ఏపీ సీడ్ ఎదురుగా శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉసిరి చెట్టుకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు దీపాలు ఆరాధన దీపోత్సవం చేశారు. శుక్రవారం వేకువజామున పుణ్య స్థానాల ఆచరించి భక్తులు ఆలయాల్లోదైవ దర్శనం కోసం బారులు తిరునారు. మండలంలో దేవాలయాలు శివనామస్మరణం తో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సామూహిక సత్యనారాయణ పూజలు** మండలంలోని పసర గ్రామంలోని రామాలయంలో శుక్రవారం నాడు కార్తీక పౌర్ణిమి వేడుకలో భాగంగా గంటలకు 11 మంది దంపతులకు దంపతులకు సామూహిక సత్యనారాయణ వ్రత పూజలు ఆలయ ప్రధాన అర్చకుడు డింగిరి రంగాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఉద్దేశించి ఆలయ ప్రధాన అర్చకుడు డింగిరి రంగాచారి గ్రామ భక్తులను ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడి పంటలతో సుఖంగా ఉండాలని భగవంతున్నికోరుకున్నానని ఆయన అన్నారు.

## ఎవరు లేని ఒంటరి వృద్ధురాలికి ఆశ్రయం

**వృద్ధురాలికి అండగా నిలబడిన ప్రభుత్వం**
**ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు, శుక్రవారం గోవిందరావుపేట మండలం లోని రాఘవపట్నం గ్రామంలో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో, సగులూరి వెంకటమ్మ అనే వృద్ధురాలి ఇల్లు వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయిందని రాఘవపట్నం గ్రామ ప్రజలు తెలియచేయడం జరిగింది. ఈ ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 16000/ రూపాయల తక్షణ సహాయం అందించగా వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు రేకులు వేసి, అట్టి ఇంటికి మరమ్మతులు చేయించి, ఇంటిలోపలికి ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, సగులూరు వెంకటమ్మ ని తీసుకువచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సహాయంతో మరమ్మత్తు చేయించిన ఇంటిని చూయించి తనకు ఇంకేం కావాలన్న కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ



# హర హర మహాదేవ



# ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు

- రూ.6900కోట్ల పథకాల ప్రారంభించిన మోడీ
- కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ధర్తి ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గిరిజన గౌరవ దినోత్సవ సమారోహం వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధికారులతో కలిసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాలులర్పించారు. అనంతరం సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ గిరిజన జాతి ఆత్మగౌరవం ఇనుమడింపచేసిన చైతన్య దీప్తి ఆశాజ్యోతి, ధర్తి ఆబా భగవాన్ బిర్సా ముండా అన్నారు. బ్రిటీష్‌వారి ప్రాబల్యం ఉన్నప్పుడే విల్లంబులచే చిన్నకుగ్రామం నుంచి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడన్నారు. గిరిజనాభివృద్ధి కొరకు విశేష కృషి సల్పిన బిర్సా ముండ ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములు అయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు ఆలపించిన చైతన్య గీతాలు సభికులను అలరింపచేశాయి.

**- రూ.6,900కోట్ల పథకాలను ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోడీ..:**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ధర్తి ఆబ జన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ సంకల్పం



నుంచి సత్వర ఆచరణ దిశగా రూ.6,900కోట్ల పథకాలను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం 70శాతం నిధులతోను, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం నిధులతో దేశంలోని 26రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న 700కుపైగా గిరిజన తెగల ప్రజల అభివృద్ధికి మౌళిక సదుపాయాల కల్పన వసతులు చేపట్టాలని 79వేల 156కోట్లతో 63వేల 843గ్రామాల్లో ప్రధానమంత్రి నరేంద్రమేడీ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణరాష్ట్రంలోని జనగామ జిల్లాలో ఏడు మండలాలు జనగామ, నర్మెట, తరిగొప్పుల, చిల్పూరు, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్లను ఎంపిక చేశారు. ఆయా మండలాల్లో మౌళిక వసతుల కల్పనకోసం గ్రామాలలో ఎంపికచేసిన పనులకు నిధుల మంజూరుకోసం ప్రతిపాదనలు పంపించాల్సి ఉంటుంది.

**- కేంద్ర ప్రభుత్వం అమలుచేయనున్న పథకాలు..:**

ప్రధానమంత్రి ఆవాస్‌యోజన (గ్రామీణ)లో 20లక్షల పక్కాగృహాలు, ప్రధానమంత్రి గ్రామసడక్ యోజనలో 25వేల కిలోమీటర్ల పొడవైన రహదారులు, జల్‌జీవన్ మిషన్‌లో 29,462గ్రామాలు, గృహ విద్యుత్, ఆఫ్ గ్రిడ్ సౌర, నూతన సౌర విద్యుత్ పథకంలో విద్యుత్ సౌకర్యం లేనటువంటి 2.35లక్ష కుటుంబీకులకు ప్రజాసంస్థలు గ్రిడ్ ద్వారా సౌకర్యం లేనటువంటి ప్రతీ కుటుంబానికి ప్రజాసంస్థలు, అటవీహక్కుల చట్టం 2006 (ఎఫ్‌ఆర్‌ఎ)లో విభాగాల ఏర్పాటు, సీఎఫ్‌ఆర్ నిర్వహణ పరమైన పథకాల అమలు. ప్రధానమంత్రి జన ఆరోగ్యయోజనలో 11,539గ్రామాలు, జాతీయ ఆరోగ్యమిషన్‌లో వేయి సంచారం మెడికల్ యూనిట్లు, జాతీయ సికిల్ సెల్ మిషన్‌లో సికిల్ సెల్ వ్యాధి కొరకు అధీకృత అవగాహన కేంద్ర ఏర్పాటు, సమగ్ర శిక్ష అభియాన్‌లో వేయి వసతిగృహాలు, ఎంఓఎఫ్ డబ్ల్యు బహుళ పథకాలలో రెండులక్షల లబ్ధిదారులు అయినటువంటి ఎఫ్‌ఆర్‌ఎ పట్టాదారులను స్థిర వ్యవసాయం దిశగా ప్రోత్సహించడం. అంగన్వాడీ సేవలలో 8వేల అంగన్వాడీ కేంద్రాలు, టెలికాం సాంకేతిక అభివృద్ధి నిధిలో 5వేల గ్రామాలు, స్వదేవీ దర్శన్‌లో వేయి గిరిజన గృహ నివాసితులకు, పీఎం మత్స్యసంపద యోజనలో పదివేల సామాజిక, ఒకలక్ష వ్యక్తిగత లబ్ధిదారులకు చేపల పెంపకంపై సహకారం. నైపుణ్య భారత మిషన్‌లో గిరిజన జిల్లాల్లో వేయి నైపుణ్యకేంద్రాలు, వీడివికెలు, గిరిజన సమూహాలు తదితరాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ అధకారిణి ప్రేమకళ, వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్, విద్యాశాఖ అధికారి రాము, కలెక్టరేట్ ఏఓ మన్సూరి, చేతివృత్తి సమన్వయ కమిటీ అధ్యక్షులు గోపి, ఉపాధ్యాయులు బి.వాసు, లచ్చిరాం, కిష్ట, స్పోర్ట్స్ ఆఫీసర్ కిష్టు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఆలయంలో భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

*పాలకుర్తి, నవంబరు 15 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో కార్తీకపౌర్ణమి పర్వదిన ప్రత్యేక ఏర్పాట్లను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు అధికారులతో కలిసి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం సోమనాథుడిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పర్వదిన ఏర్పాట్లను ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు కార్తీకపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంనగర్ కాలనీలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

*జనగామ టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ, మూలబావిలో వెలిసిన హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం కార్తీకపౌర్ణమి పర్వదిన వేడుకలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు జ్యోతిష్య మహర్షి, పురోహిత సార్వభౌమ డా.మోహన్‌కృష్ణ భార్గవ వైదిక నేతృత్వంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారలకు ఉదయం పంచామృత విశేష అభిషేకాలు, అలంకరణ, ఆరాధనలు, భక్తులందరికి అర్చనలు నిర్వహించారు. అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతాలు అత్యంత వైభవోపేతంగా జరిపారు. భక్తులు అధికసంఖ్యలో వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం మహాదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ జరిపారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా దిగ్విజయంగా కార్తీక పౌర్ణమి సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేవాలయంలో జరిగే పూజల్లో భక్తులు విశేష ఆదరణతో, భక్తి విశ్వాసాలతో పాల్గొంటున్నారని తెలిపారు. సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరపడం ద్వారా కుల, వర్ణ, వర్గ జాతి భేదాలు సమసిపోతాయని, కథల సారాంశం ద్వారా జీవిత ప్రమాణాలు మెరుగుపడతాయని, ఆధ్యాత్మిక చింతన, ధార్మిక ప్రవృత్తి పెంపొందుతాయని అన్నారు. ఐదు కథలు జీవితాల్లోని అనేక కష్టాలకు, దుఃఖాలకు సమాధానం చెపుతూ మనిషి ధర్మార్థకామ్య మోక్షాలకు సాధించేందుకు మార్గం చూపుతాయని అన్నారు. ఎన్ని బాధలు ఎదురైనా చివరన జీవిత లక్ష్యం భగవంతుడి సాయుజ్యమే అవుతుందని, భగవంతుడిని చేరేందుకు ఇటువంటి వ్రతాలు ఉపయుక్తమవుతాయన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో కందాడి యాదగిరి, యెలసాని కృష్ణమూర్తి, మల్లారెడ్డి, రాంబాబు, పాశం శ్రీశైలం, హనుమారెడ్డి, నాగరాజు, సంజీవరెడ్డి, దామోదర్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందడి

*తరిగొప్పుల, నవంబరు 15 ప్రభాతవార్త :*

కార్తీక పౌర్ణమి వేడుకలు శుక్రవారం మండలకేంద్రంతోపాటు అన్నిగ్రామాలలో భక్తిశ్రద్ధలతో జరిగాయి. స్థానిక శ్రీకృష్ణ గీతామందిర దేవాలయ సన్నిధానంలో మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి దీపోత్సవం పూజలు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించారు. కార్యక్రమంలో అర్చకులు భక్త నిర్వాహక కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకలు

- వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు

*జనగామ టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త :*

జనగామ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా దేవాలయాలన్నీకూడా పూలతో అలంకరించి శివకేశవులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా పలుశివాలయాలు, రామాలయాలలో సత్యనారాయణ వ్రతములను సామూహికంగా వైభవంగా నిర్వహించారు. జనగామ పట్టణంలోని 27వ వార్డులోగల శ్రీ ఉప్పలమ్మ సహిత ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా కార్తీక పౌర్ణమి రోజున దేవాలయంలో 11జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను దేవాలయ పూజారి వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, బెలిదె శ్రీధర్, గట్టు దామోదర్, పెద్దికుసుమ నాగరాజు, మహేష్, కొత్తూరు శ్రీకాంత్, మారం ప్రవీణ్, రామకృష్ణ, నాగబండి ప్రమోద్, ఈవో రాములు వంశీ శశి, సోమవిజయ బాలరాజు, ఎర్రం ప్రసాద్, నాగమణి, జోగుపర్తి రాజయ్య, సిద్దమ్మనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్ సమీపంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ పూజారి శివరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో హాజరై శ్రీరామలింగేశ్వరస్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. అలాగే ఉసిరి, నేతి దీపాలను స్వామివారి ఆవరణలో వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## నిరాధారమైన ఆరోపణ చేస్తే ప్రజలే తగిన బుద్ధిచెబుతారు

*రఘునాథపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త :*



అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అని జిల్లా కాంగ్రెస్‌నాయకులు మారజోడు రాంబాబు, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేవాదుల సృష్టికర్త నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన కడియం శ్రీహరి అభివృద్ధి కోసం టీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి వచ్చి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేసునతన్న పనితీరుచూసి ఓర్వలేకనే రాజయ్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో గల ఇనుపరాతి గుట్టలను కాంగ్రెస్ స్థానిక నాయకులతో కలిసి కడియం శ్రీహరి తన అల్లుడు కాచేయాలని చూస్తున్నాడని ఆరోపణలు చేయడం రాజయ్య అవివేకానికి నిదర్శనం అన్నారు. నిజం నిప్పులాంటిదని ప్రజలు గమనిస్తున్నారని, అధికారంలో ఉన్నప్పుడు రాజయ్యఎస్సీ సామాజిక వర్గం నుంచి రిజర్వేషన్ ద్వారా ఎమ్మెల్యే అయినప్పటికీ దళితబంధు అందించడంలో దళితుల నుంచి లంచం తీసుకున్న చరిత్రను కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై విమర్శలు చేస్తున్నాడని ఆరోపించారు. గుట్టలు ఆక్రమించినట్లు ఆధారాలు ఉంటే ప్రజాక్షేత్రంలోకి వచ్చి బహిరంగంగా బయట పెట్టాలని దీనికి కాంగ్రెస్‌పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. సమావేశంలో జిల్లా నాయకులు మేకల నరేందర్, శ్రావణ్‌కుమార్, ఎండి.బాషుమియా, కావటి భాస్కర్, తోటకూరి రమేష్, బందకుమార్, కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కడారి రవి, గడ్డమీ కిరణ్, ఆరూరి శ్రీనివాస్, మహేందర్, యాదగిరి, శివప్రసాద్ పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి కోసం పాటుపడుతా

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*

నియోజకవర్గంలోని గిరిజన కుటుంబాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గిరిజన నాయకుడైన బిర్సాముండ 150వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో గిరిజన గౌరవ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన నాయకుడైన బిర్సాముండ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్‌సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడం చేసిన గొప్ప యోధుడన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని పురస్కరించుకొని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి 6600 కోట్లు కేటాయించిందని ఇందులో భాగంగా వరంగల్ జిల్లాలో 15 గ్రామాలు ఉన్నాయని అందులో నర్సంపేట నియోజకవర్గంలో పది గ్రామాలు ఉన్నందున ఇట్టి నిధులతో ఎంపికైన గ్రామాల



సమగ్రాభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని, ఆ గ్రామాలలో మౌళిక వసతులు కల్పించేందుకు తన పూర్తి సహకారం అందిస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాయని 2014 వరకు గిరిజన ఆదివాసీ కుటుంబాలు వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నందున వారి భూములకు పట్టాలిప్పించామన్నారు. అదేవిధంగా ఆదివాసీ గిరిజన చట్టాలను సమర్థవంతంగా అమలు చేసి వారి అభివృద్ధికి కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. 2004 వరకు కేంద్ర ప్రభుత్వం భూములకు హక్కు పత్రాలు ఇచ్చి వ్యవసాయం చేసుకునే విధంగా సహకరించిందని అదేవిధంగా బోరుబావులు వ్యవసాయ బావులు తవ్వుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు, ఆసుపత్రులు ఏర్పాటు చేశామని అన్నారు. గిరిజన నాయకుల అభీష్టం మేరకు బిర్సా ముండ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఎంపికైన గ్రామాలలో అధికారులు సమగ్రమైన సర్వే చేసి మౌళిక అవసరాలు గుర్తించి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ విజయలక్ష్మి, డీటీడీవో సౌజన్య, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జడ్పీసీఈవో రామ్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ హరీష్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ హరిబాబు, స్థానిక ఆర్డీవో ఉమారాణి, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టె ఉపేందర్, స్థానిక సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, ఇతర గిరిజన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడుచెక్కలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు నృత్య ప్రదర్శన చేశారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు జల్లి విద్యార్థి

*చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 13న ఓసిటి వరంగల్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14 సంవత్సరాల బాలుర విభాగంలో వాలీబాల్ క్రీడలో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జరుపుల లోకేష్ ఉత్తమ ప్రతిభ కనపరిచారు.ఎస్జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైనట్టు మండల విద్యాశాఖ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సరళ, ఇనార్జ్ హెడ్మాస్టర్ కె.నాగేశ్వర చారి, ఫిజికల్ డైరెక్టర్ గుగులోతు భిక్షపతి నాయక్ తెలియజేశారు.ఇట్టి రాష్ట్రస్థాయి క్రీడలు ఈనెల 16, 17, 18 తేదీలలో మెదక్ జిల్లా చేగుంటలో జరుగు ఎస్‌జిఎఫ్ఐ వాలీబాల్ టోర్నమెంట్ కం సెలక్షన్ పాల్గొంటున్నట్టు తెలియజేశారు.ఇట్టి సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం జగన్మోహన్, వెంకటేశ్వరరావు, సరిత,అశోక్, శైలజ, అనిత, పద్మావతి, సుభాష్ అభినందించారు.అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు టి సుజాత, గ్రామ పెద్దలు అభినందించారు.

## నర్సంపేటలో కౌండిన్య మహర్షి జయంతోత్సవం


*నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*



కార్తీక పౌర్ణమి నాడు జన్మించిన గౌడ కుల గోత్రం గౌడ వంశం మూల పురుషుడు కౌండిన్య మహర్షి జయంతి జాతీయ వారోత్సవాలు,గౌడ కుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా గోపా అసోసియేషన్ అధ్యక్షుడు రామగోని సుధాకర్ శుభాకాంక్షలను తెలియజేశారు.అనంతరం పట్టణంలోని పాకాల సెంటర్లో గల సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద కౌండిన్య మహర్షి జయంతోత్సవంను పట్టణ గోపా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యుగంలో ప్రకృతి వైపరీత్యాలు,భయంకరమైన వినాశకరమైనటువంటి విపత్తులు వచ్చినప్పుడు మానవ వినాశనం,దైవ వినాశనం, వృక్ష వినాశనం నుంచి ప్రజల్ని కాపాడటం కోసం అవతరించిన పరమేశ్వర ప్రసాది కౌండిన్య మహానీయుని దైవ గౌడ జాతి ఆవిర్భావానికి మూలపురుషుడు గౌడ గోత్రదారి నేటికీ ఏకకుల గోత్రనామ దయంతో దేశవ్యాప్తంగా గౌడ జాతి పిలవబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సోల్తీ సారయ్య గౌడ్, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, కౌన్సిలర్లు శీలం రాంబాబు, గంప సునీత, గోపా నాయకులు ఇలానరుపు నరేందర్, గండి లింగయ్య, మాచర్ల ఐలుమల్లు, తాళ్లపెల్లి చంద్రమౌళి, శీలం వీరన్న, గండి నర్సయ్య, కక్కెర్ల అశోక్, తోటకూరి సదానందం, అక్కపెల్లి శ్రీనివాస్, గోపగాని వెంకటేశ్వర్లు, మద్దెల సాంబయ్య, కారుపోతుల విజయ్ కుమార్, బుర్ర వేణు, కొయ్యాడి సనత్‌కుమార్, జూలూరి పురుషోత్తం, గండు రవి, కొంకేస కుమార్, సోల్తీ రాజు, సోల్తీ విజయ్, సుందరగిరి క్రాంతి, గండి రాము తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డీనేటర్ సదానందం గౌడ్‌కు ఘనంగా సన్మానం

*నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*



వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డీనేటర్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనాగోని సదానందం గౌడ్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమించారు.కో ఆర్డీనేటర్‌గా నియమించబడిన సదానందం గౌడ్‌ను శుక్రవారం మోకుదెబ్బ ఆధ్వర్యంలో బొకే అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు. గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, మోకు దెబ్బ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎక్స్ సర్వీస్ మెన్ గుర్రం ప్రభాకర్ గౌడ్, జర్నలిస్ట్ గడ్డమీది అశ్విన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పూజలో రెండవ మహా అన్నదానం

*నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*

స్థానిక నర్సంపేట పట్టణం యందు శుక్రవారం శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఉదయం5-15 నిమిషాలకు సుప్రభాతం సేవతో మొదలుకొని దేవాలయ అర్చకులు శ్రీదేవేష్ మిశ్రా పూజ నిర్వహణలో మహాధ్వజా రోహణము కార్యక్రమంలో ఆలయ కమిటీ పూర్తిస్థాయిలో పాల్గొనగా నూతన వస్త్రం పసుపు కుంకుమ గుమ్మడికాయలు టెంకాయలు పుష్పాలు భాజా భజంతులతో వైభవంగా మహాధ్వజారోహణం జరుపగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివ్రతం మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయంలో మహా ధ్వజారోహణం విజయవంతంగా జరుపగా అర్చకులు కూడా రామకృష్ణ హరీష్ పవన్ పండితులచే కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం 63మంది జంటలు దంపతులతో పాల్గొనగా గత కొన్ని సంవత్సరాలుగా నర్సంపేట కిరణావర్తక సంఘం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని గొప్ప మహా అన్నదానం నిర్వహిస్తున్న వారికి నూతన వస్త్రాలు ఆలయం నుండ స్వీకరించి స్వామివారికి నైవేద్యం శిరస్సు పై ధరించి శరణు ఘోషతో పదినెట్టాంబడి పై చేతులు వెలిగిస్తూ స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులు అందించినందుకు వారి వ్యాపారాలు పాడిపంటలు అభివృద్ధి చెందుతూ ప్రజాసేవలో ముందున్నారని ముందు ముందు ఆలయ అభివృద్ధిలో తోడ్పాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, భూపతి లక్ష్మీనారాయణ, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు, కిరాణా వర్తక సంఘం నర్సంపేట దాసరి నరసింహారెడ్డి, పుట్ట రామస్వామి, సోల్తీ చిన్న సాంబయ్య,ఆలయ గురుస్వాములు,అర్చకులు, గుమస్తా దేశి రాము, శ్రీధర్, రాజు మాలధార స్వాములు భక్తులు 300పైగా పాల్గొన్నారు.



## సర్వే పనితీరును పరిశీలించిన జడ్పీసీఈఓ

*చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,కుల గణన సర్వే పనితీరును జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి(సీఈఓ) రామ్‌రెడ్డి పరిశీలించారు.పలు ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ఎలాంటి తప్పిదాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.జారీ చేసిన నిబంధనల మేరకు సర్వే కొనసాగించాలన్నారు.ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారితో మర్యాదగా ప్రవర్తించి వివరాలు తెలుసుకోవాలన్నారు.సర్వే సాధ్యమైనంత త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి(సీపీఓ) గోవింద రాజన్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ బాలకృష్ణ, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఉద్యోగాలు సాధించిన యువకుడు

*నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణానికి చెందిన కొంకీస విజయ్‌కుమార్‌గౌడ్ రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు. గతంలో పోలీస్‌డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సంపాదించిన విజయ్‌కుమార్ గురువారం వెలువడిన గ్రూప్-4 పరీక్షా ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి జూనియర్ అకౌంటెంట్‌గా రెండో జాబును సాధించారు. పట్టణానికి చెందిన కొంకీస పద్మావతి-కుమారస్వామిగౌడ్ దంపతుల కుమారుడైన విజయ్‌కుమార్ కష్టపడి చదివి రెండు ఉద్యోగాలు సాధించడం ఎంతో అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ తెలిపారు.

## వెంకన్న స్వామి సన్నిధిలో సంతరించుకున్న కార్తీక శోభా

### ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి సందర్భంగా భూపాలపల్లి మంజూర్ నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో భక్తులు భక్తి భావంతో కార్తీక దీపాలను వెలిగించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ ప్రకాష్ నిర్వహించిన సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సత్యనారాయణ స్వామి వ్రతంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులపై దాడి పట్ల ఖండన

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా లగచర్లలో ఔషధ పరిశ్రమ భూ నిర్వాసితుల ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ గారి మీద మరియు ఇతర ఉద్యోగుల మీద దాడి చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని, దోషులను కఠినంగా శిక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు కట్ట రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య నాయకులు బండి రాజమోళి డిమాండ్ చేశారు. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ గారి మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుందని, అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## ఏఐటిసి నాయకుల ఆరోపణల పట్ల ఖండన

భూపాలపల్లి, నవంబర్15, ప్రభాతవార్త

కాంగ్రెస్ హయాంలో సింగరేణి పరిశ్రమలో రాజకీయ జోక్యం పెరిగిందని ఏఐటీయూసీ నాయకులు ఆరోపించడం పట్ల భూపాలపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సీనియర్ నాయకులు బెతెల్లి మధుకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువ అయిందని తిగిగిది నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించడాన్ని భూపాలపల్లి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) భూపాలపల్లి బ్రాంచ్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సింగరేణిలో, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంతో పాటు ప్రాతినిధ్య సంఘంగా కొన్ని ఏరియాలలో ఏఐటియుసి గెలిచి కూడా సింగరేణిలో జరుగుతున్నటువంటి అన్యాయాలను చూసి కూడా కళ్ళు మూసుకున్నదని, సింగరేణిలో జరుగుతున్నటువంటి అన్యాయాలను ప్రశ్నించకుండా తమ స్వార్థ రాజకీయాల కోసం టి ఆర్ ఎస్ రాజకీయ నాయకులతో కలిసి ధనార్జనే ధ్యేయంగా ముందుకు కదిలారని ఆరోపించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం అంటూ ప్రగల్బాలు పలికే ఈ ఏఐటియుసి నాయకులు, తమ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా కూనమ మనేని సాంబశివరావును ఎలా ఎన్నుకున్నారో తెలియజేయాలని ఐ ఎన్ టి యు సి డిమాండ్ చేస్తున్నది. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే తిగిగిది నాయకుల ఆధ్వర్యంలోనే సింగరేణి ఎక్కువగా ప్రైవేట్ పరం అయిందని తెలియజేస్తున్నామని అన్నారు. బ్రాంచ్ సెక్రెటరీ షేక్ హుస్సేన్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రఘుపతి రెడ్డి, మరియు కుడుదుల రాయమల్లు, అలీమ్, చక్రపాణి, రత్నం సమ్మిరెడ్డి, కొలిపాక నర్సింగరావు, రాజేష్, భరత్ శ్రీనివాస్, శ్రావణ్ ఎం శ్రీనివాసరావు, గంధం సంతోష్, కర్రు సంతోష్ నాయకులు పాల్గొన్నారు.



## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో జిఎస్ఆర్ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాత వార్త



భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పుట్టినరోజు సందర్భంగా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ఆధ్వర్యంలో గనులు డిపార్ట్మెంట్ల వద్ద వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా పట్టణంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించి పలువురు నాయకులు తమ రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు మధుకర్ రెడ్డి, గడిపే చక్రపాణి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం పెద్ద చెరువు కట్టపై గుప్త నిధుల కోసం తవ్వకాలు

బయ్యారం, ప్రభాత వార్త, నవంబర్ 15.



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కోట గడ్డ సమీపంలో బయ్యారం పెద్ద చెరువు కట్ట పై మైసమ్మ దేవుని విగ్రహం వద్ద గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు జేసీబీతో కట్టపై గుప్తనిధులు తవ్వారు. గుంతను పూడ్చి యధావిధిగా చేసినట్లు తెలుస్తుంది. శుక్రవారం కార్తీక పౌర్ణమి కావడంతో మైసమ్మ తల్లి వద్దకు పూజల కోసం వచ్చిన వారికి ఈ విషయం కనపడటంతో చెరువు కట్టపై గుప్త నిధులు తీసుక పోయినట్లు తెలుస్తోంది. నిధుల తవ్వకాలకు వచ్చిన వారు మైసమ్మ తల్లి నాలుగు మూలల తెల్ల ఆవాలు ,నిమ్మకాయల తో పూజలు చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. దీంతో కోట గడ్డ,దాని చుట్టుపక్కల గ్రామ ప్రజలు ,స్థానికులు,రైతులు భయం భయంతో ఉన్నారు."

## కన్నుల పండువగా శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం

గార్ల, నవంబర్15 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణ ం శుక్రవారం రాత్రి హరహర మహాదేవ శంభోశంకర భక్తుల నామస్మరణాలతో కన్నుల పండువగా నిర్వహించారు. కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా తెల్లవారు జామున గం.4:01ని.లకు అర్చకులు నంగునూరి ప్రవీణ్కుమార్ శర్మ స్వామివారికి ఆలయ ఆవరణంలోని కోనేటి గంగాజలంతో అభిషేకించి ప్రత్యేక అభిషేకాలు భక్తులతో జరిపించారు. అభిషేకాలు, గోత్రనామార్చాన చేసి పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు ఆలయ ఆవరణంలోని కళ్యాణ మండపంలో శివపార్వతులను అలంకరించారు. రాత్రి కళ్యాణమండపంలో కళ్యాణతంతులో గోపాలపురం గ్రామానికి చెందిన బట్టా వెంకటేష్ హేమలత దంపతులు పీటలమీద కూర్చోగా వేదపండితులు, ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీన్కుమార్ శర్మ, రామాయణం రామాచార్యులుస్వామి సన్నాయి మేళతాళాలు, వాయిద్యాల నడుమ వేదమంత్రాలు ఉచ్చరించరించగా కన్నుల పండువగా కళ్యాణ తంతు జరిపించారు. హర హర మహదేవ శంభోశంకర అంటు భక్తులు నామస్మరణం జపించారు. ఈకార్యక్రమంలో మేజర్గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, గంగావత్ లక్ష్మణ్నాయక్, పుల్లఖండం రమేష్బాబు, టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, అత్యధిక సంఖ్యలో మహిళాభక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్రావు, రేగొండ

## ఘనంగా జిఎస్ఆర్ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ మాట్లాడుతూ భూపాలపల్లి ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నటువంటి సత్తన్న ఇలాంటి జన్మదిన వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు . అంతేకాకుండా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తున్నటువంటి ఘనత కూడా సత్యన్నకి దక్కుతుందని అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డులలో కూడా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామని అన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉండి అట్టి సమస్యలను వెంటనే తీర్చే విధంగా పనిచేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, పైడిపల్లి రమేష్, కౌన్సిలర్లు కురిమిళ్ళ శ్రీనివాస రజిత, చల్లా రేణుక, పిల్లలమర్రి నారాయణ శారద, ముంజాల రవీందర్, పానుగంటి శ్రీనివాస్ హారిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటి అశోక్ గౌడ్,బౌతు రాజేష్, బేతల్లి మధుకర్ రెడ్డి, గురిజాల రవీందర్,కంచర్ల సదానందం, నగునూరి రజినీకాంత్, ఓ కుమారస్వామి,వెంకీ యాదవ్, నాగపురి సమ్మయ్య,భూమయ్య,బౌతు విజయ్,నగవత్ నాను నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సంబరాలు

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



అభివృద్ధి ప్రదాత బడుగు బలహీనుల ఆశాజ్యోతి భూపాల్ పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారి జన్మదిన సందర్భంగా భూపాలపల్లి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ దగ్గర కేక్ కట్ చేసి ఆటో యూనియన్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు లీడీ. అహ్మద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



భూపాలపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని మనసారా కోరుకుంటు కేక్ కట్ చేశారు. అంతేకాకుండా మరెన్నో పదవులు చేపట్టాలని లారీ అసోసియేషన్ ఓనర్స్ తరఫున కోరుకున్నారు. ది కాకతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు చంద్రయ్య, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఆదివాసీల ఆరాధ్యదైవం బిర్సాముండా

**-బిర్సాముండా కలలను సాకారం చేయాలి**

**-ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**



*బయ్యారం,నవంబర్15,ప్రభాతవార్త:* ఆదివాసిల ఆరాధ్యదైవం భగవాన్ బిర్సాముండా అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని ప్రధాన సమావేశమందిరంలో జన్ జాతీయ గౌరవ్ దినోత్సవం, బిర్సాముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఆధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారిలతో కలసి బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి, నీటి కోసం పోరాటం చేయడమే కాకుండా భూమి శిస్తును వ్యతిరేకిస్తూ గిరిజన జాతి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువ దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. కేంద్రప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం 78వేల 600కోట్ల నిధులను కేటాయించిందని ఆ నిధులతో గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. చిన్నతనంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా సైన్యాలను తయారుచేసి నాయకత్వం వహించిన వారి గుండెల్లో వణుకు పుట్టించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మ్ పథకం ద్వారా గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం గత సంవత్సరం పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిద్వారా 24వేల కోట్ల నిధులు కేటాయించి వాటి ద్వారా గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ పతకం కింద జిల్లాలో 92గ్రామాలను ఎంపిక చేశారని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం, హక్కుల సాధన కోసం పోరాటాలు చేసే గొప్ప వ్యక్తులు నేటికి ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వివిధ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సైదా, గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక అధికారి ఎర్రయ్య, కలెక్టర్ పరిపాలనా అధికారి పరిపాలన అధికారి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్15,ప్రభాతవార్త:*



భారత దేశ మొట్టమొదటి గిరిజన ఆదివాసి స్వతంత్ర్య సమరయోధుడు బిర్సాముండా 150 జయంతి వేడుకలను టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఎంపి బలరాంనాయక్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆదేశాల మేరకు స్థానిక గుమ్మునూరు బైపాస్ నందు బిర్సాముండా జయంతి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. అతిచిన్న వయసులోనే బ్రిటిష్ వలసవాద ప్రభుత్వాలకు వెన్నులో వణుకు పుట్టించాడన్నారు. చోటా నాగపూర్, ఒరిస్సా, బెంగాల్ ప్రాంతాల్లో వివిధ గిరిజన సంఘాలను ఏకం చేసి బ్రిటిష్ దళాలకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధానికి నాయకత్వం వహించాడన్నారు. నేటి తెలంగాణ ఆదివాసి, గిరిజన యువత బిర్సాముండా పోరాట ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఎలాంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థలో తమ వంతు పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, వార్డు కౌన్సిలర్ బుజ్జివెంకన్న, నరేష్, శంకర్‌నాయక్, రాజేందర్‌గౌడ్, శ్రీధర్, యుగంధర్, సీతారాములు, గఫూర్, లాలు, రాజేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన

*మహబూబాబాద్ టౌన్,నవంబర్15,ప్రభాతవార్త:*

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ను జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం ఒక మంచి మిత్రునితో సమానం అన్నారు. మంచి మిత్రుడు ఉన్న వాడు తన స్నేహితునికి అపకారం తలపెట్టడు అదే రీతిలో పుస్తకం కూడా మంచి విలువలను మాత్రమే నేర్పుతుందని ఎటువంటి కీడు జరుగదన్నారు. పుస్తకం మార్గదర్శకంగా ఉంటూ మానసిక పరిణితిని పెంపొందిస్తూ కొత్త విషయాలు తెలియజేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు పుస్తకం చదవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్‌లు విజేందర్, రవి, రుద్రారపు వీరేందర్, భూలక్ష్మి, అశోక్, అనిల్, సతీష్, గ్రంథాలయ పాఠకులు, పుస్తక ప్రియులు పాల్గొన్నారు.




## అత్యవసర సర్వీసులు అందుబాటులో ఉండాలి

*మరిపెడ,నవంబర్15,ప్రభాతవార్త:*



అత్యవసర సర్వీసులైన 108, 102వాహనాలు అందుబాటులో ఉండాలని మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని 102,108వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల్లోని వైద్య పరికరాలను వాటి పనితీరును పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాధ బాధితులకు మందులు అందుబాటులో ఉండే విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వాహనానికి సంబంధించిన పలు రికార్డులను క్షున్నంగా పరిశీలించారు. ప్రమాధ బాధితులు, అనారోగ్య పీడితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 108సిబ్బంది అనుముల రమణ, ప్రవీణ్, 102కెప్టెన్ బండపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న శైవక్షేత్రాలు

*మరిపెడ,నవంబర్15,ప్రభాతవార్త:*



కార్తీక పౌర్ణమి సందర్భంగా మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే భక్తులు ఆలయాలకు పోటేత్తారు. ఆయా ఆలయాల వద్ద పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మరిపెడ మండలకేంద్రంలోని శివాలయంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ దంపతులు కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, యుగంధర్‌రెడ్డి, తాజుద్దిన్, ఉపేందర్, అంబరీష, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అప్జల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డు మాది.. వానర సైన్యం

*చిన్నగూడూరు,నవంబర్15,ప్రభాతవార్త:*



మండలకేంద్రంలో శుక్రవారం వానర సైన్యం ఈ రోడ్డు మాది మేము వెళ్లాకే మిగతా వారు వెళ్లాలి అన్న చందంగా దారిపొడవునా నడుచుకుంటూ పాదాచారులను, వాహనదారులను ఇబ్బందులకు గురిచేశాయి. దీంతో కొద్దిసేపు ప్రయాణికులకు ఆటంకం ఏర్పడింది.



**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## శివనామస్మరణతో మారుమోగిన మానుకోట

**-ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు**

**-ఆలయాలకు పొటెత్తిన భక్తులు**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్15,ప్రభాతవార్త:*



కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆలయాలన్ని భక్తులతో పోటెత్తాయి. ఉదయన్నే సమీపంలోని సెలయెటికి వెళ్లి స్నానాలు ఆచరించి భక్తులు తమతమ సమీపంలోని ఆలయాలకు వెళ్లి కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయాల్లో వేదపండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం, శివాలయం, రామాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, అయ్యప్ప ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. భక్తుల శివనామ స్మరణతో జిల్లాకేంద్రం మారుమోగింది.

## బిర్సాముండా స్ఫూర్తితో గిరిజన హక్కుల కోసం పోరాడాలి

**-గిరిజన సామాజిక చైతన్య వేధిక రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌నాయక్**

*మహబూబాబాద్ టౌన్,నవంబర్15,ప్రభాతవార్త:*



బిర్సాముండా స్ఫూర్తితో గిరిజన హక్కుల కోసం పోరాడాలని గిరిజన సమాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. బిర్సాముండా 147వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ నాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అదివాసి గిరిజనులకు అండగా నిలబడి అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఆదివాసి హక్కుల కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడని కొనియాడారు. బిర్సాముండా స్ఫూర్తితో విద్యా ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పర్తి శ్రీధర్, దుడ్డెల రామ్మూర్తి, బోడ రమేష్‌నాయక్, బానోత్ వెంకన్న, పైండ్ల యాకయ్య, సత్యనారాయణ, మోహన్, వీరునాయక్, కామ్లానాయక్, రాంబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాధంలో వ్యక్తి మృతి

*మరిపెడ,నవంబర్15,ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాధంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మరిపెడ మండలం జాతీయ రహదారి 569పై ఎల్లంపేట స్టేజి సమీపంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నగూడూరు మండలం విస్సంపల్లి గ్రామానికి చెందిన బొమ్మ రాము(40) మరిపెడ మండలకేంద్రం నుండి ఎల్లంపేట స్టేజి వైపు వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియన వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పెండింగ్ బిల్లులపై ప్రభుత్వ వివక్షత

**అమ్మ ఆదర్శ పాఠశాల బిల్లులు చెల్లింపు**

**ఊరుమన బడి బిల్లులు పెండింగు**

*నర్సింహులపేట,నవంబర్ 15, ప్రభాతవార్త*

గత ప్రభుత్వ హాయాంలో ప్రభుత్వ పాఠశాలలు కొన్ని శిథిలావస్థకు చేరగా..మరి కొన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు లేకుండా ఉన్నాయి.విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన గత ప్రభుత్వం పాఠశాలల బలోపేతం కొరకు ప్రైవేటుకు దీటుగా ఉండాలనే ఉద్దేశంతో మన ఊరు మనబడి అనే కార్యక్రమం ద్వారా కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి మౌలిక వసతులు,కరెంటు, కుర్చీలు,బల్లాలు,అదనపు తరగతి గదుల నిర్మాణం మొదలైన పనులను చేపట్టింది.అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలు ఉండగా ఒక్కో మండలంలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేయగా.. అందులో భాగంగానే నర్సింహులపేట మండలంలో 17 పాఠశాలలను ఎంపిక చేసింది. మన ఊరుమన బడి బిల్లులు బంధు.. అమ్మ ఆదర్శ పాఠశాల బిల్లులు చెల్లింపు సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న పాఠశాలలను గుర్తించి విడతల వారీగా పనులను చేపట్టింది.ఆ పనులను కొంత మంది సర్పంచులు,కొంత మంది ఎస్ఎంసీ చైర్మన్ లు నిర్మాణ పనులు చేపట్టారు.కొన్ని పనులు పూర్తి చేశరు.కొన్ని పనులు చివరి నిర్మాణ దశలో ఉన్నాయి.ఈలోగా మధ్యలో ఎన్నికల కోడ్,ఎన్నికల నిర్వహణతో బిల్లుల చెల్లింపులో జాప్యం ఎర్పడింది.ఫలితాల అనంతరం ప్రభుత్వం మారింది.నూతన ప్రభుత్వం ఏర్పడింది.ఈ లోగా పనులు పూర్తిచేసిన వాళ్ళు బిల్లుల కొరకు ఎదురుచూస్తున్నారు.కానీ ఏర్పడిన నూతన ప్రభుత్వం మాత్రం గత ప్రభుత్వ హాయంలో చేసిన పనుల బిల్లులు చెల్లింపు చేయకుండా..ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి దాని ద్వారా ఎంపిక చేసిన పాఠశాలల్లో నిర్మాణ పనులు చేపట్టి వెంటనే బిల్లులను చెల్లింపు చేసింది.

**అభివృద్ధి చేశాం.. అప్పుల పాలయ్యాం**
**మూడావత్ శాంతి లోక్యాతండా**



మాజీ సర్పంచ్ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన తర్వాత మా పరిపాలన మాకే అని మురిసిపోయాం. అప్పులు తెచ్చి అభివృద్ధి చేశాం.కానీ చేసిన పనులకు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల పాలయ్యాం.నూతన ప్రభుత్వం అయినా మా బాధలను గుర్తించి బిల్లులను మంజూరు చేయాలని కోరుతున్నాం.

## ప్రజాపాలన కాదు ఇది దగా పాలన

**అన్నిరకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి**

**వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి**

*ఇనుగుర్తి ప్రభాతవార్త నవంబర్ 15*



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది వేరేగా ఉందని ఇది ప్రజా పాలన కాదు దగాపాలన అని టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రైతును రాజును చేస్తాం అని కేవలం సన్నవడ్లకే బోనస్ ప్రకటించడంతోనే రైతుల పట్ల వారికి ఎంత ప్రేమ ఉందో అర్థమైందని మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంకులో మొత్తం 2000 మంది రైతులకు అప్పులు ఉండగా మీరు పెట్టిన తిరకాసు వల్ల కేవలం 700 మందికి మాత్రమే రుణమాఫీ వర్తించిందని మిగతా రైతుల నోట్లో మట్టి కొట్టారని ఆగస్టులో చేస్తామన్న రుణమాఫీ అధికాస్త డిసెంబర్ 31 కు మారిందని ఎద్దేవా చేశారు ఎకరాకు 15000 రైతు భరోసా ఇస్తామని ఇంతవరకు అతిగతి లేదని తెలంగాణలో వరి పత్తి రైతులు నానా అవస్థలు పడుతుంటే మంత్రులు పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని విమర్శించారు ఇప్పటికైనా పండించిన ప్రతి గింజకు అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ప్రకటించాలని లేకపోతే లగచర్లలో తిరగబడ్డ తీరుగనే తెలంగాణ అంతటా కాంగ్రెస్ పై తిరుగుబాటు చేస్తారని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## పంచాయతీ కార్యదర్శి నుండి గ్రూప్-4కు ఎంపిక

**-గ్రూప్ సాధించడమే లక్ష్యం అంటున్న రాజ్‌కుమార్**

*చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*



మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శి రాగి రాజ్‌కుమార్ ప్రతిభను నమ్ముకుంటూ గ్రూప్-4కు ఎంపికయ్యారు. గురువారం వెల్లడైనా తుది ఫలితాల్లో రాజ్‌కుమార్ చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్మెంట్ (సీసీఎల్ఏ) నందు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం రాజ్‌కుమార్ తొలుత మండలంలోని 2019లో 16 చింతల తండా గ్రామానికి కార్యదర్శిగా ఎంపిక అయ్యారు. బదిలీలలో జీడిగడ్డతండా పంచాయతీ కార్యదర్శిగా వెళ్లగా అదనంగా కోనాపురం గ్రామ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**-గ్రూప్ 2 సాధించడమే లక్ష్యం....**

ఈ సందర్భంగా రాజ్‌కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ తాను గ్రూప్-2 ఉద్యోగం సాధించడమే లక్ష్యమంటున్నారు. ఇన్ని సంవత్సరాల పాటు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి ప్రజలతో మమేకమయ్యామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి గ్రామాల్లో పనిచేయడం సంతృప్తిగా ఉందన్నారు. కాగా రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత స్థానాన్ని చేరుకునేందుకు కృషి చేస్తానన్నారు.

## పారా మెడికల్ డిప్లమో కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త :*



తెలంగాణ పారామెడికల్ బోర్డు సెక్రటరీ నోటిఫికేషన్ అనుగుణంగా జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25విద్యాసంవత్సరానికి గాను డిప్లమో ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సు (రెండేళ్లు), డిప్లమో ఇన్ ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్‌కోర్సు (రెండేళ్లు) కు గాను అర్హులైన విద్యార్థులనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సులకు బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తుల సమర్పణకు ఈనెల 20న చివరి తేదీ అని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

## స్టెనో టైపిస్ట్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

*జనగామ టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకోర్టులో స్టెనో టైపిస్ట్‌పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. జిల్లాకోర్టులో జనరల్ కేటగిరిలో స్టెనో కం టైపిస్ట్ పోస్టు ఒకటి ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టుకు అర్హతలుగా డిగ్రీ ఆర్ట్స్, సైన్స్, కామర్స్ లేక లా చేసి ఉండాలన్నారు. 2024, సెప్టెంబరు 1వ తేదీ నాటికి 34సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, అదేవిధంగా సాంకేతిక విద్యార్థులుగా షార్ట్‌హ్యాండ్‌లో, టైప్‌రైటింగ్‌లోను దాంతోపాటుగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు జిల్లా కోర్టు వెబ్‌సైట్‌ను పరిశీలించాలని, దరఖాస్తులు అందించేందుకుగాను ఈనెల 20వ తేదీ చివరి తేది అని పేర్కొన్నారు. దరఖాస్తులు త్వరితగతిన పోస్టుద్వారా కానీ కొరియర్ ద్వారా గానీ చైర్మన్, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యాయసేవా సదన్, జిల్లాకోర్టు, జనగామ చిరునామాతో అందించాలన్నారు.

## షైన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 15 ప్రభాతవార్త :*

హన్మకొండలోని షైన్ పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా షైన్ పాఠశాలల అధినేత కుమార్ యాదవ్ హాజరై నెహ్రూ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. విద్యార్థులు దేశంలోనే వివిధ వేషధారణలు వేసి అలరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.






## మండలంలో ప్రారంభమైన అయ్యప్ప దీక్షలు

*ఇనుగుర్తి ప్రభాతవార్త నవంబర్ 15*



మండలంలోని చినముప్పారం గ్రామంలో పలువురు అయ్యప్ప మాల దారణ చేశారు కార్తీక పౌర్ణమి విశిష్టతను పురస్కరించుకొని కేసముద్రం ధర్మశాస్తా దేవస్థానం లో కేరళ తంత్రి పూజారి విష్ణు నారాయణ పొట్టి గురుస్వామి చేతులమీదగా శ్రీ అయ్యప్ప స్వామి మాల వేసుకొని మండల కాలం దీక్ష నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు మాల వేసుకున్న వారిలో గురుస్వామి ఆది చందు, మార్గం సంపత్, నర్ర కుమార్, జక్కుల వెంకన్న, సతీష్, సాయిలు, సంపత్, ముత్తయ్య, పాల్గొన్నారు.

## నరసింహుడి గుడిలో సాముహిక వ్రతాలు

*ఇనుగుర్తి ప్రభాతవార్త నవంబర్ 15*



మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రధాన అర్చకులు తిరునగరి కృష్ణమాచార్యులు పర్యవేక్షణలో సాముహిక సత్యనారాయణ వ్రతాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ వ్రతాలకు ప్రతి సంవత్సరం అన్నదాన వితరణ గా వజనపల్లి శ్రీధర్, కవిత దంపతులు వ్యవహరిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని మహిళలు దంపతులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా దీపోత్సవం

*ఇనుగుర్తి ప్రభాతవార్త నవంబర్ 15*



మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి, రంగాచార్యులు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి సంధ్యా సమయంలో కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా శాశ్వత ధాత వద్దిరాజు దేవేందర్ పాల్గొని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, యాక లక్ష్మి,డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి, రాధా, వద్దిరాజు మోహన్ రావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన జెడ్పిసీఈవో

*చిన్నగూడూరు,నవంబర్15,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ, కుల గణనను మహబూబాబాద్ జిల్లా జెడ్పిసీఈవో పురుషోత్తం శుక్రవారం చిన్నగూడూరు మండలం విస్సంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను సందర్శించి పరిశీలించారు. వారి వెంట ఎన్యూమరేటర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సోమన్నలు ఉన్నారు.

# కనుల పండుగగా దీపోత్సవం

## కమనీయంగా స్వామివారి కళ్యాణం

*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*



గూడూరులోని సనాతన శివాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకల సంబురాలు అంబరాన్నంటాయి. ఆరోజు వేకువజాము నుండే ఆలయంలో ప్రారంభమైన భక్తుల సందడి రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకున్న భక్తులు



శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పొద్దంతా ఆదిదేవతల సర్వ దర్శనం కొనసాగగా అదే రోజు రాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీపోత్స వ వేడుక భక్తులకు కనువిందు చేసింది. ఆలయ ప్రాంగణంలో ముందస్తుగా ఏర్పాటు చేసి ఉంచిన వేలాది ప్రమిదలను భక్తులు వెలిగించి శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని హోరెత్తించారు. అదేవిధంగా శివపార్వతుల కళ్యాణోత్స వాన్ని కూడా అర్చకులు కడు కమనీయంగా నిర్వహించారు. అనంతరం జ్వాలాతోరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్  ఆలయ కమిటి చైర్మన్ రవీందర్‌రెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# గూడూరులో బిర్సాముండా జయంతి

*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*



భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను తుడుందెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్ లోని కొమురంభీం విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి తుడుందెబ్బ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో తొలి పోరాట యోధుడు బిర్సా ముండా అని, పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో ఆయన చిత్రపటం ఏర్పాటు చేయడం ఆయన ఔన్నత్యాన్ని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్‌తో పాటు నాయకులు కొట్టెం ముఖర్జీ, లింగాల కిరణ్‌కుమార్, ఈసం మల్లిఖార్జున్, కొట్టెం వజ్జయ్య, ఏగ వజ్జయ్య, బిజ్జ నర్సింహరావు, రేగ విఘ్నేశ్వర్, దారం ఉదయ్ పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసి పోరాట యోధులు బీరసముండా 150వ జయంతి

*కొత్తగూడా నవంబర్ 15 ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగం అమలు చేసిన ఆదివాసి చట్టాలను అమలు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కొట్టం ఉపేందర్ అన్నారు. మండల కేంద్రంలో స్పోర్ట్స్ స్కూల్ మీటింగ్ హాల్ నందు ఆదివాసి ప్రజా సంఘాలు, ఆదివాసి ఉద్యోగ సంఘాలు ఆదివాసి పోరాట యోధులు గారి 150వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వట్టం ఉపేందర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు దాట్ల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ 1875 నవంబర్ 15 గురువారం రోజున జార్ఖండ్ లోని ఉల్నిహత్ గ్రామంలో జన్మించాడు, తల్లి కర్మాముండ తండ్రి సూడన్ ముండా దంపతులకు మూడవ సంతానం బృహస్పతి వారం (గురువారం) జన్మించాడని అన్నారు. గొర్రెలుమేకలను మేపుతూ అందరి పిల్లలతో పాటు అడవికి వెళ్లేవాడు  నేలపై అందంగా బొమ్మలు గీసేవాడు  పిల్లనగ్రోని



(మురళి వంశీ) వాయించేవాడు మధుర స్వరాన్ని పశుపక్షాధులే కాదు బాటసారులు కూడా కాసేపాగి విని ఆనందించేవారు అతన్ని అంత చిన్న కృష్ణుడు అవతరించారని భావించేవారు. బిర్సా ముండా జయపాల్ నాదు అనే అతని వద్ద వీధి బడి లాంటి పాఠ. కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు పూనెం సందీప్ మల్లెల సారయ్య మల్లెల రాము సిద్ధబోయిన భాస్కర్ ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు వట్టం సాయిల్ వ్వాస వీరస్వామి సిద్ధబోయిన బిక్షం వాసం కిసెందర్ రేగ రమేష్ పాల్గొన్నారు

# ఘనంగా అయ్యప్ప పడిపూజ

*కొత్తగూడ నవంబర్ 15 ప్రభాతవార్త :*

కొత్తగూడెం మండల కేంద్రంలోని గుంజేడు రోడ్ లో  నూతనంగా వెలిసిన శ్రీ సీతారాముల పుణ్యస్థలంలో  అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ, నగర సంకీర్తన, అయ్యప్ప స్వాములచే సీతారాముల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పుణ్యం స్థలం కు వచ్చిన భక్తులందరికీ దాదాపు 1500 మందికి అన్న ప్రసాదం చేశారు. పుణ్యస్థలం చేరుకున్న భక్తులు దేవుని దర్శించుకుని వారి కోరికలను తీర్చుకున్నారు. అయ్యప్ప స్వాముల ఆటపాట భక్తులను ఆశ్చర్యపరిచింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారాముల సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పోరాట యోధుడు బిర్సా కు నివాళి

*కొత్తగూడ నవంబర్ 15 ప్రభాతవార్త :*

నవంబర్ 15న బిర్సా ముండా జయంతి సందర్భంగా కొత్తగూడ మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో విస్మరించబడిన ఆదివాసీ యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం సముచితంగా ఉందని ఎం ఈ వో పేర్కొన్నారు. బిర్సా ముండా జయంతిని జన్ జాతీయ గౌరవ్ దివస్ గా పాటించడం అందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధబోయిన బిక్షం, వన ప్రేమి డాక్టర్ పుల్సం సాంబయ్య, గట్టి సమ్మయ్య, సిఆర్పి మంకీ డి ఉపేందర్, వీరలక్ష్మి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

*కేసముద్రం, నవంబర్ 15, ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ కేసముద్రం గ్రామశాఖ నూతన కార్యవర్గ ఎన్నికలను శుక్రవారం నిర్వహించినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌కుమార్ తెలిపారు. అధ్యక్షుడిగా వల్లందాస్ మహేష్, ఉపాధ్యక్షులుగా పందుల శ్రీను, మాసని ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా ప్రేమ్‌కుమార్, కార్యదర్శులుగా గుండేటి యాకన్న, బిర్రు సాంబయ్య, కొమ్ము యాకన్న, కడారి నాగయ్య, కోషాధికారిగా పందుల సాగర్‌లు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పొలెపాక శంకర్, మందుల సంజీవ, వల్లందాస్ నవీన్, అజయ్, కళ్యాణ్, కొమ్ము సునీల్, కార్తీక్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంతో ప్రతిజ్ఞ చేయించారు.

# పాకాల వాగు వద్ద కార్తీక పూజలు

*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*



కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున పట్టణ సమీపంలోని పాకాల వాగు వద్ద భక్తులు శివ నామస్మరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు వాగు వద్దకు చేరుకొని పూజారి ఏర్పాటు చేసిన సైకత లింగానికి అభిషేకాలు, పూజలు జరిపారు. అనంతరం గంగా హారతి సమర్పించారు. వెలిగించిన దీపాలను భక్తులు వాగులో వదిలి మొక్కుకున్నారు. ఇదిలా ఉండగా కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం వేకువజాము నుండే స్థానిక సనాతన శివాలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. గుడిలో ఉన్న ఆది దేవతలను దర్శించుకొని గుడిచుట్టు దీపాలను వెలిగించారు.

# గంగారంలో బిర్సాముండ కు ఘనంగా నివాళి

*గంగారాం నవంబర్ 15 ప్రభాతవార్త :*

నవంబర్ 15న బిర్సా ముండా జయంతి సందర్భంగా గంగారాం మండల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదివాసి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సువర్ణపక పాపారావు ముఖ్యఅతిథిగా పాల్గొని బిర్సా ముండ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో విస్మరించబడిన ఆదివాసీ యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం సముచితంగా ఉందని బిర్సా ముండా జయంతిని జన్ జాతీయ గౌరవ్ దివస్ గా పాటించడం అందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు మూడీగా రాంచెందర్ ,మొల్కం లక్ష్మీనర్సు, చుంచ శ్రీనివాస్, జెజ్జారి లక్ష్మీనర్సు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# రామాలయంలో కార్తీక పౌర్ణమి దిపోత్సవం

*గంగారాం నవంబర్ 15 ప్రభాతవార్త*

గంగారాం మండలంలోని కోమాట్లాగూడెం కోదండ రామాలయం తో పాటు పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో దిపోత్స వం కార్య క్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామాల్లో ఆడపడుచులు ఆలయాల్లో దీపాలు వెలిగించి  ప్రత్యేక పూజలు నిర్వహించారు కోరిన కోర్కెలు తీరాలని ఆ రాములవారి దేవుడిని వేడుకున్నారు అనంతరం ఇంటి ఆవరణలో జిడికంటి రాములవారి ప్రసాదం పిల్లలకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పూజారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# భీమునిపాదం అభివృద్ధికి సహకరిస్తా

*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం ప్రాంతాన్ని అభివృద్ధి పరచేందుకు తనవంతు సహకారమందిస్తానని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్, ములుగు జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం మండలంలోని భీమునిపాదం ప్రాంతాన్ని హుసేన్‌నాయక్ సందర్శించారు. ఆ ప్రాంతమంతా కలియదిరిగి అటవీ అధికారుల ద్వారా అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రముఖ దర్శనీయ ప్రాంతంగా క్రమంగా అభివృద్ధి చెందుతున్న భీమునిపాదం ప్రాంతంలో సందర్శకులకు అవసరమైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల కొంత లోటు కనిపిస్తున్నప్పటికీ అటవీశాఖ ఆధ్వర్యంలో వారు తమ సాధ్యమైన రీతిలో కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసారని, ఇంకా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాల్సిన దర్శనీయ ప్రాంతాలు ఉన్నాయని, వాటిపై కూడా ధృష్టి సారిస్తున్నామని అన్నారు. పార్యాటక ప్రాంతాల అభివృద్ధి కొరకు కేంద్రం నుండి అవసరమైన నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రత్యేకించి భీమునిపాదం ప్రాంత అభివృద్ధికి తప్పక ప్రయత్నిస్తానని కాకుంటే కొంత సమయం పడుతుందని అన్నారు. హుసేన్‌నాయక్ వెంట డిఎఫ్ఓ విశాల్‌తో పాటు పలవురు అటవీశాఖ అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు కల్వల విద్యార్థులు

*కేసముద్రం, నవంబర్ 15, ప్రభాతవార్త*

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ తెలిపారు. హన్మకొండ జెఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీల్లో వీరు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. కాగా ఈనెల 16 నుండి నిర్మల్‌లో జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు తరలి వెళుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్



**హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం పరిశీలించారు. హెలికాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానంతో పాటు బాలసముద్రంలోని కాళోజీ కళా క్షేత్రం, కాజీపేట ఆర్వోబీ ని కలెక్టర్లు , పోలీస్ కమిషనర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా, మున్సిపల్, ఇతర శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పట్టుకొమ్మలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య.



**శాయంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త :** ఆశ వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పట్టుకొమ్మలాంటి వారని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం ఆశా వర్కర్లు సకాలంలో విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఆశ వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పట్టుకొమ్మలని, గ్రామంలో ప్రతి విషయంపై అవగాహన ఉంటుందని ప్రజలకు వివరిస్తారని ఆశ వర్కర్ల తోనే సమాచారం అందుతుందని అన్నారు. ఏఎన్ఎం ఆశ వర్కర్లు ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బందితో ఏదైనా సమస్య ఉంటే మళ్ళీ పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. మండల కేంద్రానికి వచ్చే నెలలో అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ సాయి కృష్ణకు సూచించారు.

## రహదారులను ఆక్రమిస్తూ వాహనాలు నిలిపితే కేసులు నమోదు చేయండి

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్..

### వార్షిక తనిఖీలో భాగంగా తాడ్వాయి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రేడియం టేప్ లను అమర్చండి

### గంజాయి రవాణా, గుడుంబా తయారీ ని పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి

### మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి..



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త :** వార్షిక తనిఖీల్లో భాగంగా తాడ్వాయి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డా. శబరిష్ ఐపిఎస్ తనిఖీ చేసారు. స్టేషన్ లో గల రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని సిబ్బంది యొక్క నైపుణ్యాన్ని తనిఖీ చేసారు. ఈ తనిఖీలో ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ... తాడ్వాయి పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బయ్యారం అడవులతో సరిహద్దును కలిగి ఉన్నందున మావోయిస్టుల కదలికలపై నిఘా ఉంచాలని గొత్తి కోయ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలియచేసారు. గంజాయి రవాణా పై దృష్టి సారించాలని ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉన్నందున ప్రజల భద్రత కై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ ఐ ఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎస్పీ తెలియజేశారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరనలో గల నమోదు కాబడని, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలనీ విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు డి ఎస్పీ రవీందర్, సిఐ పస్రా రవీందర్ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది..

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

**నడికూడ, ప్రభాతవార్త:** మాదిగల ఆత్మ గౌరవ ప్రతీక ఎస్సీ వర్గీకరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ అన్నారు. మాదిగలను మోసం చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, గ్రూప్4 ఉద్యోగ నియామకాల భర్తీ, వర్గీకరణ అనంతరమే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మందక్రిష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని గ్రామ గ్రామాన వివరిస్తూ నూతన ఎమ్మార్పీఎస్ కమిటిలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా హన్మకొండ జిల్లా నడికూడ మండలం సర్వాపూర్ గ్రామంలో నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గ్రామ కమిటి అద్యక్షుడిగా దండు సిద్దార్ధ, ఉపాద్యక్షుడిగా దొమ్మటి రమేష్ మాదిగ, ప్రధానకార్యదర్శి దండు రాజశేఖర మాదిగ, కార్యదర్శి దండు బాబు మాదిగ, ప్రచార కార్యకర్తగా ఒదడు చందు మాదిగ, సలహాదారులు దండు మొగిలి మాదిగ, దండు సురేష్ మాదిగ, దండు సుదాకర్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.

## 11 నెలల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం మాయమైంది...

### అభివృద్ధి దూరమైంది... తెలంగాణ ఆగమైంది..



**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి , సంక్షేమ , తెలంగాణ అగం అయిందని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, మాజీ కుడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గార్లతో కలిసి మాట్లాడారుబీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ గారు, అనిల్ జాదవ్, సబితా ఇంద్రారెడ్డి గారు లగచర్ల రైతులను పరామర్శించారు. వారు వారి ఆవేదనను వ్యక్తం చేశారుఫార్మా రైతులను దాడి చేశారన్న నెపంతో అరెస్ట్ జేసి, జైలుకు పంపారుకానీ కలెక్టర్ ప్రతీక్ జైన్ దాడి జరగలేదు... దాడి అనవద్దు అని అన్నారు. ఈ కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదు.. ప్రతీకార పాలనగా మారిందిఇందిరమ్మ రాజ్యం అని ఇండ్లు కూల్చివేస్తూ... రైతులను అరెస్టులు చేస్తూ ... ప్రశ్నించి ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేస్తూ... మరోసారి ఎమర్జెన్సీ రోజులను గుర్తు తెస్తున్నారు ప్రతిపక్ష పార్టీ నాయకులపై చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. హైడ్రా పేరుతో కూల్చివేతలు.. మూసి పేరుతో లక్షన్నర కోట్ల సంపద లూటీకి ప్రణాళికలు సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గ లగచర్ల రైతుల భూమిని కబ్జా చేయాలని చూస్తుంటే... కడుపుమండిన రైతులు తిరగబడ్డారుధాన్యం కొనుగోల్లు లేవు... పత్తి రైతు పంట కొనుగోలు జరగదు... ఇక రైతుబంధుకు రాంరాం... రుణమాఫీ సగం సంగం... ధాన్యానికి బోనస్ బోగస్గా మారిందికేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల ప్రాంతంలో ఫార్మా సిటీకి 14 వేల ఎకరాలు సేకరించారు. ఇప్పటికే 350 కంపెనీలు ఫార్మా పరిశ్రమలు స్థాపించేందుకు సిద్ధంగా ఉన్నాయిప్రజల అభిప్రాయాలను సేకరించి, ప్రజలను ఒప్పించి సమకూర్చి పెట్టారు. దానిని పక్కన పెట్టడం వెనక రేవంత్‌రెడ్డి అంతర్యమేమిటి?ఇప్పుడు కొడంగల్‌లో ఫార్మా సిటీకి భూ సేకరణ జరపాల్సిన అవసరమేంటిఫార్మా క్లస్టర్ల పేరుతో గిరిజనుల జీవితాల్లో భయాన్ని నింపారులగచర్ల ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత. తొమ్మిది నెలలుగా అక్కడి ప్రజలు నిరసన తెలుపుతున్నారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు వినలేదు. ప్రభుత్వం తమ భూములు లాకుంటున్న భయాందోళనతో ప్రజలు తిరగబడ్డారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా రైతుల తిరుగుబాటు ఘటనలో పోలీసులు తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారుమా నాయకుడు పట్నం నరేందర్ రెడ్డి ని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికందానిని బీఆర్ఎస్ నాయకులకు, మా నాయకుడు కేటీఆర్ గారికి ఆపాదించాలని చూస్తున్నారు... అరెస్ట్ చేయాలని చూస్తున్నారు... అధికారులతో మేం కొట్లాడినం, కొట్టలేదని బాధితులు వాపోతున్నారు. బలవంతంగా సంతకాలు చేయాలని రైతులను బెదిరిస్తున్నారు మా భూములు మాకేనని ఎదిరించిన వారిని అక్రమ కేసులతో జైళ్లకు పంపుతున్నారులగచర్ల ఘటనలో మొత్తం 55 మందిని అదుపులోకి తీసుకొని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ కార్యకర్తలను మాత్రమే చిత్రహింసలకు గురిచేయడం దారుణంనాడు రైతులకు సంకెళ్లు వేశారని ఆరోపించారు... మరి నేడు 16 మంది రైతులను సంగారెడ్డి జైలుకు ఎందుకు పంపారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రిజర్వాయర్లు, ప్రాజెక్టుల నిర్మాణం, ఫార్మాసిటీ కోసం ప్రజలను ఒప్పించి భూములు తీసుకున్నాం. ఫార్మాసిటీ భూముల వ్యవహారంలో ప్రభుత్వం తీరు విచిత్రంగా ఉందిఒకసారి కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టులో ఫార్మాసిటీ ఉన్నది అంటారు. బయట రద్దయింది అంటారు. ఒకసారి ఫోర్త్‌సిటీ అంటారు. మరోసారి ఫ్యూచర్‌సిటీ అంటారు. ఇంకోసారి ఏఐ సిటీ అంటారు. మరోసారేమో స్కిల్ యూనివర్సిటీ అంటారు. ఈ సిటీల కోసం ఈ ప్రభుత్వం ఒక ఎకరం ల్యాండ్ అయినా సేకరించిందా? ఫార్మాసిటీ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారాకాళేశ్వరం పిల్లర్లు కుంగిపోతే నానా యాగి చేసిన వారు మరి సుంకిశాలలో 80 కోట్ల విలువైన రిటైనింగ్ వాల్ కూలిపోతే మాట్లాడరు కాంగ్రెస్ పాలనలో నో స్కీంస్... ఆల్ స్కామ్స్‌లా మారింది మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ లగచర్ల రైతుల పక్షాన పోరాడుతుందిసీఎం రేవంత్ రెడ్డికి మెజార్టీ ఇచ్చిన గ్రామాల్లో లగచర్ల ఒకటి... కానీ నేడు ఆ రైతులనే కుటుంబం కోసం రేవంత్ రెడ్డి ఇబ్బందిపెడుతున్నారుగిరిజనుల పొట్టకొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంమంత్రి సీతక్క గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై స్పందించాలిజిల్లా నుంచి ఉన్న ఇద్దరు సోదరీమణులు మంత్రులుగా ఉన్నారు... వారు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో వివరించాలినాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధినే తాము చేసిన అభివృద్ధిగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు సంకు నర్సింగ్, సోదా కిరణ్, బొంగు అశోక్ యాదవ్, రాజు నాయక్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, నాయకులు నార్లగిరి రమేష్, నాయీముద్దీన్, సుంచు కృష్ణ, బండి రజినికుమార్, సదాంత్, పున్నం చందర్, హరినాథ్, ప్రణయ్, రవీందర్ గౌడ్, బాబు, మహేష్, రఘు, దేవమ్మ, రంజిత్, వీర స్వామి, శ్రీకాంత్, రాజేష్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు, సిపి, కమిషనర్



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ : ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం పరిశీలించారు. హెలికాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానంతో పాటు బాలసముద్రంలోని కాళోజీ కళా క్షేత్రం, కాజీపేట ఆర్వోబీ ని కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ, కుడా, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

**పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావులకార్ వెంకటేష్**



ప్రభాత వార్త ఎల్కతుర్తి :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆర్థిక మరియు రాజకీయ తదితర అంశాలపై కులగణన చేపట్టిన సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ సంబంధిత ఎన్యుమరేటర్లకు సహకరించి తమ వద్ద ఉన్న ఆధార్ కార్డు, రేషన్ కార్డు అందుబాటులో నమోదుకు అవసరమైన పత్రాలతో సన్నద్ధంగా ఉండాలని, కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు సర్వేపై లేనిపోని అపోహలు కలిగిస్తూ, ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని, అలాంటి అపోహలు మానుకొని , ప్రభుత్వానికి సహకరించి అన్ని వివరాలు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ కుల గణనను చేపట్టాలని కోరితే అందుకు సవాలుగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి కులగణన నిర్వహిస్తుంది. కాబట్టి అందరు సహకరిస్తే ,రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో సామాజిక ,ఆర్థిక , రాజకీయ తదితర అంశాలు కులగణనను దృష్టిలో పెట్టుకొని బీసీ,ఎస్సీ ,ఎస్టీ సామాజిక వర్గాలకు మేలు కలుగుతుందని ,తథానుగుణంగా రిజర్వేషన్లు నిర్ణయించబడతాయని సామాజిక అసమానతలు తొలగించబడతాయని అన్నారు . ఇంతే కాకుండా కుల గణన సర్వే నిర్వహిస్తున్నటువంటి ఎన్యుమరేటర్లకు ప్రతి కుటుంబానికి సర్వే నిర్వహించడానికి ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తుందని , ఒక్కొక్క కుటుంబానికి సుమారుగా గంట టైం కేటాయించవలసిన అవసరం వస్తుందని,అందువల్ల ఉపాధ్యాయులను , ఉద్యోగులను సర్వే పేరుతో ఉన్నతాధికారులు హింసించరాదని సర్వే కాలాన్ని ఇంకను పొడిగించాలని , రెన్యుమరేషన్ కూడా పెంచాలని కోరుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆర్కే వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

# వీరభద్రం సన్నిధిలో దీపోత్సవం



భీమదేవరపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర సన్నిధిలో మహిళలు ఘనంగా దీపోత్సవం నిర్వహించారు. మండల పరిధిలోని ముల్కనూర్ సాంబ శివాలయంలో జగన్నాథపూర్ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో మల్లారం లోని లక్ష్మీనరసింహ స్వామి దీపోత్సవం లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మహాశివరాత్రి సమానమైన పుణ్య దినం చిపురి పూర్ణమ దేవ దీపావళి వెళ్లిన వెంటనే కార్తీక మాసం మొదలై మహిళలు ప్రతిరోజు సాయంత్రం వేళ దీపాలు వెలిగించి కార్తిక సోమవారాల కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించి మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారక నరకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి ప్రజలు నానా రకాలుగా నివసిస్తున్న తారకరాసురుడు మీద లేడని ఆనందంతో దీపాలు వెలిగించి సంబరాలు చేసుకుంటారని కార్తీక పౌర్ణమి రోజున కార్తీక దీపం వెలిగిస్తే తెలిసి తెలియక చేసిన పాపాలను ధరించకపోతే అని శివాలయాల్లో ముక్కోటి దేవతలకు దీపారాధన చేస్తారని కార్తీక పౌర్ణమి నాడు సకల పుణ్య నదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుందని దీపారాధనతో ఏ లోకంలో సత్యాలు పరలోకంలో ముఖ్యంగా లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయని దేవస్థానం సందీప్ అర్చకులు తెలిపారు.

## గురు నానక్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :
వరంగల్ నగరంలోని దేశాయి పేట్ రోడ్ వద్ద గల కెఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఆధ్యాత్మిక గురువు, సిక్కు మత స్థాపకుడు గురు నానక్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొని గురు నానక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిక్కు మత పెద్దలు సిక్కు మత సంప్రదాయాల ప్రకారం కొండా మురళీధర్ రావు కు తలపాగా చుట్టి శాలువాతో సత్కరించడం జరిగింది.పరామర్శ..వరంగల్ ఖుర్షీద్ హోటల్ యజమాని ఖుర్షీద్ తల్లి ఇటీవల మరణించగా ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నేతలు గోపాల్ నవీన్ రాజ్, మైనార్టీ నాయకులు ఎండి అయూబ్, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి సందర్భంగా మేయర్ ప్రత్యేక పూజలు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం వేయ్యి స్థంబాల ఆలయం (రుద్రేశ్వరాలయం)లో వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర మేయర్ సుధారాణి. అనంతరం సిద్దేశ్వర ఆలయం లో నిర్వహించిన పూజ కార్యక్రమం లో పాల్గొన్న మేయర్ చే అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ సందర్భం గా మేయర్ ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయిని పట్టుకున్న ముల్కనూర్ పోలీస్



భీమదేవరపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త:
ముల్కనూర్ శివారులో 12 కిలోల గంజాయిని ముల్కనూర్ ఎస్సై సాయి బాబు పట్టుకున్నారు. శుక్రవారం రోజున ముల్కనూర్ ఎస్సై తన సిబ్బందితో సమ్మక్క గుట్ట దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటో నుండి ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా దిగి లగేజీ బ్యాగును పారిపోతుండగా ఎస్సై సిబ్బందితోపాటు వెంటాడి చాకచక్యంగా పట్టుకొని విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మల్కాన్గిరి జిల్లా కు చెందిన ఫణి తన ఫార్ మరొక వ్యక్తి సుభాష్ హవల్దార్ వీరిద్దరూ,హుస్నాబాద్ వైపు వెళ్లి హైదరాబాదుకు వెళ్తున్నామని తెలుపగా లగేజ్ బ్యాగు ను తీసి చూడగా మూడు లక్షల విలువ కలిగిన12 కిలోల గంజాయి ప్యాకెట్ల రూపంలో ఉండడంతో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది అయినా హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్ రావు కానిస్టేబుల్ మోహన్ బాబు హోంగార్డు భగవాన్ డ్రైవర్లతో సహా ఇద్దరు నిందితులను ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్టు ఎల్కతుర్తిసిఐ పులి రమేష్ తెలిపి ముల్కనూర్ ఎస్సైని పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## వృద్ధులను రక్షిద్దాం వృద్ధాశ్రయాలను తీసేద్దాం



ప్రభాత వార్త ఎల్కతుర్తి :
మండలములోని ధామెర గ్రామములో గొర్రె మైసయ్య 75 అనే వృద్ధునికి నలుగురు కుమారులు ఒక కూతురు ఉండగా నేడు మైసయ్య కు వృద్ధాప్యంలో ఉన్న అతనికి కుమారులు చేస్తున్న సేవా. విధానాన్ని గ్రామస్థులు నెవ్వర పోయారు. ఈ రోజు భూములకోసం తండ్రి. తల్లి. పింఛన్ల ఇండ్ల స్థలల కోసం కొట్లాటలు పోలీస్ స్టేసస్ ల చుట్టు తిరుగుతూ తల్లితండ్రులను అనాథ ఆశ్రయములో ఉంచడం ఈ రోజుల్లో ఉండగా నేడు గొర్రె మెసయ్య కుమారులు వేడి నీళ్ళతో మంచి కాస్లి సోప్ డైపర్ తో 75 ఏండ్ల వయసు నడవలేని స్థితిలో ఉన్న అతని ఆరోగ్యం పట్ల కుమారులు శ్రద్ధ చూపడం సూపరులకు సవాలుగా మారిందని ఇలాంటి మంచి పనులకు తల్లిదండ్రులకు సేవ చేయడం అదృష్టంగా భావించవచ్చని కొందరు అనగా కొందరు మూర్ఖులు తల్లిదండ్రులను దూరం పెట్టి వందలకొద్దీ అనాథాశ్రయాలు ఉండడం కోసం కొడుకులు లేకనో ఆడపిల్లలు లేకనో కాదు చూసుకోలేక ఇష్టం లేక కొందరు మూర్ఖులు ఇలాంటి వారిని చూసి నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తల్లితండ్రుల గౌరవం మర్యాద ఉండలిసిన అవసం ఎంతైనా ఉంది

## నగరంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**కోటి దీపాలతో ముస్తాబైన ఆలయాలుగోవిందాద్రి ఆలయంలో కోటి దీపోత్సవం**

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :
వరంగల్ నగరంలోని ప్రముఖ ఆలయాలు వివిధ పూలతో కార్తీక పౌర్ణమి రోజున కోటి దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ప్రాతఃకాలం నుండి శివాలయాలలో అభిషేకాలు దీపారాధన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా గోవిందాద్రి ఆలయంలో గుట్ట ఆవరణలో ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, వి లక్ష్మణ స్వామి,వి మురళి కృష్ణ స్వామి ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అంతేకాకుండా భద్రకాళి, దుర్గేశ్వర స్వామి, గీతా మందిర్, శివ సాయి పోచమ్మ మైదాన్, వెంకటేశ్వర స్వామి బట్టల బజార్, వెంకటేశ్వర స్వామి టెంపుల్ దేశాయిపేట రోడ్డు, వీటితోపాటు పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతం కన్నుల పండుగగా జరిగింది. మహిళలకు నూతన వస్త్రాలను బహూకరించి భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

